జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 09 మార్చి 2026 | సంపుటి: 18 | సంచిక: 363 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్ర మాసము , ఫల్గుణం, తిథి: షష్టి - 23:30:10 వరకు నక్షత్రంవిశాఖ - 16:12:07 వరకు కరణంగర - 10:19:56 వరకు, వణిజ - 23:30:10 వరకు పక్షంకృష్ణ యోగంవ్యాఘాత - 07:34:31 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మే 17న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ పరీక్ష

దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక ఐఐటీలలో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 పరీక్ష మే 17, 2026న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఐఐటీ రూర్కీ జేఈఈ అడ్వాన్స్‌డ్ 2026 పూర్తి షెడ్యూల్‌ను విడుదల

మిగతా1 2లో..

## ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు

### ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెల్లడి

బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన వివాదం రాజకీయంగా మరింత వేడెక్కింది. రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని ముఖ్యమంత్రి

మిగతా 2లో..





# ఎదురులేని భారత్

- కివీస్‌ను ఊచకోత కోసిన సూర్యసేన
- వరుసగా రెండోసారి ఐసీసీ ట్రోఫీ కైవశం
- కివీస్‌పై రికార్డ్ భారత్ విజయం..
- అభిషేక్, సంజూ విధ్వంసకర బ్యాటింగ్
- మెరుపులు మెరిపించిన శివమ్ దూబె

ప్రతి ఆశ, ప్రతి వాదన, ప్రతి కోరిక నిజమని నిరూపితమయ్యాయి. ప్రతి విమర్శ, ప్రతి ప్రశ్న, ప్రతి సందేహం పూర్తిగా పటాపంచలైపోయాయి. గత రెండేళ్లుగా పడ్డ కష్టం, మార్పులు, వ్యూహాలు చివరకు విజయ తీరానికి చేరుకున్నాయి. అవును, టీమ్ ఇండియా మొదటి నుంచి అందరూ ఆశించినట్లే అద్భుతం చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు టీ20 వరల్డ్ కప్ 2026లో తన టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకుంది. వరుసగా రెండోసారి ప్రపంచ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసి, రికార్డు స్థాయిలో మూడోసారి టైటిల్‌ను గెలుచుకుంది.

అద్భుతమైన ఆట తీరుతో అదరగొట్టిన భారత జట్టు టీ 20 ప్రపంచకప్‌ను వరుసగా రెండోసారి చేజిక్కించుకుంది. వరుసగా రెండోసారి ఐసీసీ ట్రోఫీని భారత జట్టు ముద్దాడింది. ఏమాత్రం ప్రత్యర్థి న్యూజిల్యాండ్ అవకాశం ఇవ్వకుండా బ్యాటర్లు, బౌలర్లు చెలరేగి ఆడి భారతదేశాన్ని చాంపియన్‌గా నిలిపారు. స్వదేశంలో జరిగిన ఫైనల్‌లో అద్భుతాలు చేసిన టీమిండియా ఆఖరి పోరులో కివీస్‌పై భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఫలితంగా వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను భారత జట్టు కైవసం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో తలపడిన భారత జట్టు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. నిర్ణీత 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయిన భారత జట్టు 255 పరుగులు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయిన భారత జట్టు 255 పరుగులు సాధించింది. అనంతరం ఛేదనకు దిగిన కివీస్ జట్టు వికెట్లకు పరుగులు చేసి 00000 తేడాతో ఘోరంగా ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది. భారత్ ధాటికి ఏమాత్రం పోటీనివ్వకుండా కివీస్ ట్రోఫీని చేజార్చుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు

మిగతా 12లో..




# అమ్మాయిలకు ఈవీ స్కూటీలు

ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్

100 శాతం ఈవీ బస్సులను తీసుకువస్తున్నాం

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మారుస్తాం

పరిశ్రమలను రెడ్, ఆరెంజ్ కేటగిరిలు కేటాయిస్తాం

పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తాం

కాంగ్రెస్ లో మహిళలకు ప్రాధాన్యత

రాష్ట్రపతి, ప్రధాని, సీఎంలు చేసి గౌరవించింది

అని రంగాల్లో సత్తా చాటుతున్న మహిళలు

అవకాశాలు సద్వినియోగం చేసుకుంటున్నారు

మహిళా దినోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని చెప్పారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులకు సన్మానం చేశారు. హైదరాబాద్‌లోని డీజిల్ బస్సులను 2026 డిసెంబర్‌లోపు జిల్లాలకు తరలిస్తామని, హైదరాబాద్‌లో 100 శాతం

మిగతా 2లో..



## కబ్జా చెరువులను హైడ్రా కాపాడి పునరుద్ధరిస్తోంది

### పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ పాతబస్తీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. హైడ్రా పునరుద్ధరించిన బుమ్‌రుఖ్‌ఉద్దౌలా చెరువును

మిగతా 2లో..

## భద్రతా వైఫల్యాల వల్లే..

### నేపాల్‌లో జరిగిన జెన్-జీ ఉద్యమంపై రిపోర్ట్

నేపాల్‌లో గత ఏడాది ‘జెన్–జీ’ నిరసనల సమయంలో జరిగిన హింసాత్మక ఘటనలపై ఆదివారం ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీ తన తుది నివేదికను సమర్పించింది. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో జరిగిన ఈ అల్లర్లలో భద్రతా పరమైన లోపాలు ఉన్నట్లు కమిటీ నిర్ధరించింది. కమిటీ ఛైర్మన్ గౌరీ బహదూర్ కార్కీ, సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మతో కలిసి ఈ నివేదికను తాత్కాలిక ప్రధానమంత్రి సుశీల కార్కీకి అందజేశారు. అయితే ఈ విచారణలో భద్రతా లోపాలను విచారణ కమిటీ గుర్తించింది. ఆనాటి భద్రతా బలగాల వైఫల్యాలు, రాజకీయ

మిగతా 2లో..

## బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..

### తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు

భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తో ఎలాంటి పరిస్థితుల్లోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గద్దె దించడానికి ఈ రెండు పార్టీలు కలుస్తాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఈ ప్రచారాన్ని

మిగతా 12లో..

## ఇరాన్ ఇంధన హబ్‌లపై ఇజ్రాయెల్ దాడులు

- మీడియాకు వెల్లడించిన ఇజ్రాయెల్ రక్షణ దళం
- ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలకు భారీ నష్టం
- ఇరాన్‌లోని వ్యూహాత్మక లక్ష్యాలపైనే దాడులు
- ఇరాన్‌కు ఇంకా చాలా సర్‌ప్రైజ్‌లు ఇస్తాం
- ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ
- ఇజ్రాయెల్‌పై 27వ విడత దాడులు మొదలుపెడతాం
- కీలక ప్రకటన విడుదల చేసిన ఇరాన్ ఐఆర్‌జీసీ
- గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...
- కువైట్, సౌదీలలో నెలకొన్న ఉద్రిక్తత



ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీకి చెందిన ఇంధన పంపిణీ హబ్‌లపై ఇజ్రాయెల్ వాయుసేన దాడులు చేసింది. ఐడీఎఫ్ ఇంటెలిజెన్స్ విభాగం అందించిన పక్కా సమాచారం ప్రకారం ఈ దాడులు చేశామని ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) వెల్లడించింది. ఈమేరకు ఒక ట్వీట్ చేసింది. ఇతర సైనిక యూనిట్లకు ఇంధన వనరులను ఐఆర్‌జీసీ పంపిణీ చేసే హబ్‌లను గుర్తించి, కచ్చితత్వంతో వాటిపై ఎటాక్స్ చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. దీనివల్ల ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలకు భారీ నష్టం జరిగిందని చెప్పింది. ఈ దాడులతో ముడిపడిన ఒక గ్రాఫిక్స్ ఫొటోను కూడా ఐడీఎఫ్ విడుదల చేసింది. కేవలం ఇరాన్‌లోని వ్యూహాత్మక లక్ష్యాలపైనే దాడులు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. రాబోయే రోజుల్లో ఇరాన్‌కు చాలా సర్‌ప్రైజ్‌లు ఇస్తామని

మిగతా 2లో..

# సంపాదకీయం

## యుద్ధంతో చమురు సంక్షోభం

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్‌నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం.

అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

## ఇరాన్ ఇంధన హబ్‌లపై ఇజ్రాయెల్ దాడులు

మొదటిపేజీ తరువాయి..

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ ప్రకటించారు. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి మిడిల్ ఈస్ట్ స్వరూపాన్నే మార్చేశాయని ఆయన తెలిపారు. ఇకపైనా తమ రెండు దేశాలు కలిసి ఈ పోరాటాన్ని కొనసాగిస్తాయన్నారు. తాము సింహాల్లా గర్జించి, ఇజ్రాయెల్ ఉనికిని కాపాడుతామని నెతన్యాహూ చెప్పారు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ గెలిస్తే, ప్రపంచానికి అణు ముప్పు తొలగడంతో పాటు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య శాంతిభావన చిగురిస్తుందన్నారు. ఖమేనీ పాలన యావత్ ప్రపంచానికి ముప్పు అని ఇప్పుడు అందరికీ అర్థమైందని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలకు ఇజ్రాయెల్ బలమేంటో తెలిసొచ్చిందన్నారు. ఇప్పుడు చాలా దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరించేందుకు ముందుకొస్తున్నాయని వెల్లడించారు.అన్ని లక్ష్యాలు సాధించే దాకా ఇరాన్‌పై దాడులను కొనసాగిస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపు దాలుస్తున్న వేళ ఇజ్రాయెల్ సైనిక దళాలు, పౌరులు చూపిన సాహసాన్ని ఆయన కొనియాడారు. ఈమేరకు హిబ్రూ భాషలో ఒక వీడియో సందేశాన్ని ఆయన ఎక్స్ వేదికగా విడుదల చేశారు."ఇజ్రాయెల్ ఉనికిని నిర్ణయించే కీలకమైన పోరాటం మధ్యలో మనం ఉన్నాం. గతవారం రోజుల వ్యవధిలో మనం మన శత్రువులకు వ్యతిరేకంగా బలాన్ని, చొరవను, సంకల్పాన్ని ప్రదర్శించాం. ఇకపైనా అన్ని లక్ష్యాలను సాధించే దాకా సర్వశక్తులతో శత్రువుపై పోరాటాన్ని కొనసాగిస్తాం. మన పైలట్లు, సైనిక వీరులు, యుద్ధ విమానాల గ్రౌండ్ క్రూ, భద్రతా దళాలు, రెస్క్యూ టీమ్‌లకు నా సెల్యూట్. ఇజ్రాయెల్ పౌరులుగా మీరు బలమైన సంకల్పం, బాధ్యత, సాహసోపేత వైఖరితో వ్యవహరిస్తున్నారు" అని తన వీడియో సందేశంలో నెతన్యాహూ పేర్కొన్నారు.ఇక ఈ దాడులకు స్పందనగా ఇరాన్ ఐఆర్‌జీసీ కీలక ప్రకటన విడుదల చేసింది. ఆపరేషన్ ట్రూ ప్రామిస్ 4లో భాగంగా ఇజ్రాయెల్‌పై 27వ విడత దాడులను మొదలుపెడతామని వెల్లడించింది. ఇందులో భాగంగా ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటామని తెలిపింది. ఇరాన్ దాడులు చేయకుండా ఉన్నప్పటికీ, అమెరికా- ఇజ్రాయెల్‌లు మరోసారి కవ్వింపునకు పాల్పడ్డాయని ఐఆర్‌జీసీ ఆరోపించింది. ఈవివరాలతో ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ప్రెస్ టీవీలో కథనం ప్రచురితమైంది.తాజాగా డ్రోన్లు, మిస్సైళ్లతో ఇజ్రాయెల్‌లోని ఉత్తర ప్రాంతంలో ఉన్న సైనిక మౌలిక సదుపాయాలపై దాడులు చేశామని శనివారం రోజు ఐఆర్‌జీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ ఏరోస్పేస్ విభాగం కొత్తగా తయారు చేసిన సాలిడ్ ఫ్యూల్ మిస్సైళ్లతో ఈ ఎటాక్స్ చేశామని తెలిపింది. ఖైబర్ షికన్ అనే సాలిడ్ ఫ్యూల్ మిస్సైళ్లతో ఇజ్రాయెల్‌లోని హైఫా నగరంపై దాడులు చేశామని పేర్కొంది. ఈ మిస్సైళ్లు అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ధ్వంసం చేశాయని వెల్లడించింది.మిడిల్ ఈస్ట్‌లో అమెరికా సైనికులున్న ఒక నిర్దిష్ట ప్రదేశంపై ఐఆర్‌జీసీ డ్రోన్లతో దాడులు చేసిందని ఇరాన్ ప్రెస్ టీవీ ఒక కథనాన్ని ప్రసారం చేసింది. దుబాయ్‌లోని మరీనా ప్రాంతంలో ఉన్న అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకొని ఈ ఎటాక్స్ జరిగాయని పేర్కొంది. వార్నర్ బ్రదర్స్ కంపెనీ భవనాలకు సమీపంలోనే ఈ దాడులు జరిగినట్లు తెలిపింది. బహ్రెయిన్‌లోని అమెరికా నౌకాదళం 5వ ఫ్లీట్‌తో ముడిపడిన యూనిట్లపైనా ఇరాన్ దాడులు చేసినట్లు సమాచారం. బహ్రెయిన్‌లోని సల్మాన్ ఓడరేవు వద్దనున్న అమెరికా మానవ రహిత బోట్లు, సైనిక వ్యవస్థల పార్కింగ్ ప్రదేశాలపై డ్రోన్లతో ఇరాన్ ఎటాక్ చేసిందని అంటున్నారు.ఇజ్రాయెల్‌లోని ఉత్తర, మధ్య ప్రాంతాల ప్రజలను ఆయా చోట్లకే కట్టడి చేయడం ద్వారా సైనిక సిబ్బంది భద్రత కోసం మానవ కవచాన్ని సృష్టించేందుకు ఇజ్రాయెల్ యత్నిస్తోందని ఐఆర్‌జీసీ ఆరోపించింది. తమ పరిశీలనలో ఈవిషయం తేలిందని పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల కారణంగా ఇజ్రాయెల్ అంతటా ఎమర్జెన్సీ సైరన్లు మోగుతున్నాయని ఇరాన్ మీడియాలో కథనాలు ప్రసారమయ్యాయి. ఇరాన్ చేస్తున్న స్మార్ట్ ఎటాక్స్ దెబ్బకు ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత ఆగడం లేదని ఐఆర్‌జీసీ వ్యాఖ్యానించింది. తాము కూడా దీర్ఘకాలిక యుద్ధానికి రెడీగానే ఉన్నామని తేల్చి చెప్పింది. అత్యంత కచ్చితత్వంతో, ప్రణాళికాబద్ధంగా అమెరికా దళాలపై మరిన్ని దాడులు చేసేందుకు తమ సైనిక యూనిట్లు ఎదురు చూస్తున్నాయని వెల్లడించింది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. ఆదివారంతో ఈ ప్రాంతీయ యుద్ధం రెండో వారంలోకి అడుగుపెట్టింది. కువైట్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకున్నాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులే లక్ష్యంగా శత్రు డ్రోన్లు చొరబడ్డాయని ఆ దేశ సైన్యం వెల్లడించింది. వీటిని అడ్డుకునే క్రమంలో పడిన శకలాల వల్ల కొన్ని పౌర నివాసాలకు నష్టం వాటిల్లింది. ముందుజాగ్రత్త చర్యగా కువైట్ నేషనల్ ఆయిల్ కంపెనీ ముడి చమురు ఉత్పత్తిని తగ్గించింది. ఇక సౌదీ అరేబియాలో రాజధాని రియాద్‌లోని దౌత్య కార్యాలయాలు, అమెరికా బలగాలున్న 'ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్' లక్ష్యంగా వచ్చిన 15 డ్రోన్లు, 3 బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే ధ్వంసం చేసినట్లు సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఖతార్‌పై ప్రయోగించిన 12 క్షిపణులను కూడా విజయవంతంగా అడ్డుకున్నారు. శనివారం దుబాయ్ విమానాశ్రయం పరిసరాల్లో గుర్తుతెలియని వస్తువును కూల్చివేయడంతో, విమానాశ్రయాన్ని కాసేపు మూసివేశారు. ఆకాశంలో జరిగిన ఈ ఇంటర్‌సెప్షన్ వల్ల రాలిన శకలాలు తగిలి ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించాడు. ఈ పరిణామాలపై యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ స్పందిస్తూ.. "ప్రస్తుతం ఎమిరేట్స్ యుద్ధంలో ఉంది, దీని నుంచి మనం మరింత బలంగా బయటపడతాం" అని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 221 బాలిస్టిక్ క్షిపణులు, 1300కు పైగా డ్రోన్లను గుర్తించినట్లు యూఏఈ రక్షణ శాఖ తెలిపింది. ఇకపై దాడులు చేయబోమని ఇరాన్ అధ్యక్షుడు గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పినప్పటికీ, ఆ దేశ జ్యుడీషియరీ చీఫ్ మాత్రం శత్రువుల స్థావరాలపై దాడులు కొనసాగుతాయని హెచ్చరించడం గమనార్హం. గల్ఫ్ దేశాలకు అమెరికా మిత్రదేశం కావడం, అక్కడ అమెరికా సైనిక స్థావరాలు ఉండటంతో యూఏఈపై ఇరాన్ ఎక్కువగా గురిపెట్టినట్లు తెలుస్తోంది.

## భద్రతా వైఫల్యాల వల్లే..

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయాలు, జరిగిన భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని తన నివేదికలో పొందుపర్చింది. నిరసనల సమయంలో భద్రతా ఏర్పాట్లు సరిగా లేవని దర్యాప్తు కమిటీ సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మ పేర్కొన్నారు. నివేదిక సమర్పించిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యంగా ఫెడరల్ పార్లమెంట్ భవనం చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేయడంలో అశ్రద్ధ తమ దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నివేదికను రూపొందించడానికి విచారణ కమిటీ సుమారు 200 మందిని విచారణ చేసింది. ఇందులో ప్రత్యక్ష సాక్షులు, బాధితులు, భద్రతా అధికారులు, నిపుణులు ఉన్నారు. వారందరి స్టేట్‌మెంట్‌లను రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నట్లు శర్మ తెలిపారు. ప్రధాన నివేదిక సుమారు 900 పేజీలకు పైగా ఉండగా, దానికి అనుబంధంగా సాక్ష్యాధారాలు, పత్రాలు కలిపితే మొత్తం 10,000 పేజీల సమాచారాన్ని విచారణ కమిటీ ప్రధానికి అందజేసింది. ఈ నిరసనల్లో జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ఈ అల్లర్లలో మొత్తం 77 మంది మరణించారు. వీరిలో ఎక్కువ మంది భద్రతా దళాల కాల్పుల వల్లే ప్రాణాలు కోల్పోయినట్లు నివేదిక తేల్చింది. మొత్తం 2,429 మంది గాయపడగా, వారిలో 1,433 మంది 13 నుంచి 28 ఏళ్ల మధ్య వయస్సు వారే. విచారకరమైన విషయం ఏమిటంటే, గాయపడిన వారిలో 17 మంది 13 ఏళ్ల లోపు పిల్లలు కూడా ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా సుమారు 84.45 బిలియన్ నేపాలీ రూపాయల నష్టం వాటిల్లింది. గత ఏడాది సెప్టెంబర్‌లో అప్పటి ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని ప్రభుత్వంపై జెన్-జీ తిరుగుబాటు చేసింది. ప్రభుత్వంలో పారదర్శకత లేకపోవడం, అవినీతి పెరిగిపోవడం, ముఖ్యంగా దేశవ్యాప్తంగా సోషల్ మీడియాపై విధించిన నిషేధం యువతలో ఆగ్రహాన్ని తెప్పించింది. సెప్టెంబర్ 8న నిరసనకారులు పార్లమెంట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు.

ఈ క్రమంలో నిరసనకారులు పార్లమెంట్ ప్రధాన ద్వారానికి నిప్పు పెట్టడంతో పరిస్థితి అదుపు తప్పింది. ప్రతిస్పందనగా పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. పార్లమెంట్ భవనం లోపలి నుంచి కూడా భద్రతా సిబ్బంది నిరసనకారులపై గురిపెట్టి కాల్పులు జరపడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

# అమ్మాయిలకు ఈవీ స్కూటీలు

మొదటిపేజీ తరువాయి..

ఈవీ బస్సులను తెస్తున్నామని అన్నారు. డిసెంబర్ 9లోపు డీజిల్ బస్సులు హైదరాబాద్‌లో ఉండవని, హైదరాబాద్‌లో ఏసీ ఈవీ బస్సులు తెస్తామని తెలిపారు. ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్ అని, కళాశాలకు వెళ్లే అమ్మాయిలకు ఈవీ స్కూటీలను ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు.గాంధీ విగ్రహం కట్టడానికి రూ.500 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గాంధీ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు అవుతుందని సీఎం చెప్పారు. గాంధీ విగ్రహం వద్ద విజ్ఞాన మందిరానికి రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో మహిళకు రక్షణ మాత్రమే కాదని, అవకాశాలు కూడా ఇస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో అవాస్తవాల ప్రచారంపై ఫిర్యాదులకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

ప్రతి మహిళా దినోత్సవం సందర్భంగా వేలాది మంది ఆడబిడ్డలను పిలిచి, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం మన ఆనవాయితీ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, ముఖ్యమంత్రులు, పార్టీ అధ్యక్షులుగా మహిళలకు అన్ని ఉన్నత పదవులను కాంగ్రెస్ పార్టీయే ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.

ఉక్కు మహిళ సోనియా గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అందుకే రాష్ట్రంలో మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకుందని తెలిపారు.మహిళా అధికారుల సమర్థతపై నమ్మకంతో కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ అవకాశం వచ్చినా వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లాంటి కీలక జిల్లాకు మహిళా కలెక్టర్ ఉండటం, ఎస్ఐబీలో ఒక మహిళా అధికారి 700 మంది మావోయిస్టులు లొంగిపోయేలా పనిచేయడం వారి నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. అవకాశం ఇచ్చినప్పుడు వారి సమర్థత బయటకు వస్తుందని, ఈ ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు.మహిళల ఆర్థిక పురోభివృద్ధి కోసం ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా 1000 బస్సులకు వారిని యజమానులను చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళలను 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల యజమానులను చేయడంతో పాటు, వారు ఉత్పత్తి చేసే వస్తువుల విక్రయం కోసం అమెజాన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. మహిళల్లోని నైపుణ్యాన్ని గుర్తించి అండగా ఉండటం కోసం హైటెక్ సిటీ పక్కనే 1000 కోట్ల విలువైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. స్థానిక ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## కబ్జా చెరువులను హైడ్రా కాపాడి పునరుద్ధరిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో కలిసి ప్రారంభించారు. కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో చెరువులు కనుమరుగు అయ్యాయని బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు కూడా చెరువులు లేకుండా చేశారని సీఎం అన్నారు. కబ్జాలకు గురైన చెరువులను హైడ్రా కాపాడి పునరుద్ధిస్తోందన్న సీఎం పునరుద్ధరించిన చెరువుల వద్ద చిన్న చిన్న స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు.

పాతబస్తీలో అన్నిరోజులు నైట్ ఎకానమీ పెరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా నది పరివాహక ప్రాంతాన్ని నైట్ ఎకానమీ కొనసాగే విధంగా అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ శివరాంపల్లిలో పునరుద్ధరించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, ఉన్నధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అద్భుతమైన సంస్కృతిని అందించడానికి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని చెప్పారు. హైదరాబాద్‌లో చెరువులను పునరుద్ధరించిన ప్రాంతాల్లో నైట్ ఎకానమీ కొనసాగే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా హైదరాబాద్‌లో అనేక కార్యక్రమాలు చేపట్టామని సీఎం అన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ బండరాళ్లు, చెరువులతో ప్రపంచంలోనే సుందరమైన నగరంగా ఉండేదని పేర్కొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు

మొదటిపేజీ తరువాయి..

మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కార్యక్రమ నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే వాటికి ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు. అయితే పర్యటనలో అవమానం జరిగిందని ఆరోపిస్తూ బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కోల్‌కతాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాట్లాడిన మమతా బెనర్జీ, రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదని చెప్పారు. దేశంలో రాష్ట్రపతి పదవికి, రాజ్యాంగానికి తాము ఎప్పుడూ గౌరవం ఇస్తామని తెలిపారు. అలాగే కార్యక్రమానికి సంబంధించిన అన్ని వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయలేదని ఆమె ఆరోపించారు. ప్రైవేట్ నిర్వాహకులు, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో చెత్త సమస్య, గ్రీన్ రూమ్ లోపాలు, మహిళల కోసం సరైన టాయిలెట్లు లేకపోవడం వంటి సమస్యలు ఉంటే వాటికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మమతా బెనర్జీ ఒక ఫోటోను చూపిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఆ ఫోటోలో ప్రధాని నరేంద్ర మోదీ కూర్చుని ఉండగా రాష్ట్రపతి నిలబడి ఉన్నారని ఆమె పేర్కొన్నారు. "మేం రాష్ట్రపతిని అవమానించే సంస్కృతి కలిగినవారు కాదు. రాష్ట్రపతిని అవమానించే సంస్కృతి బీజేపీదే" అని ఆమె వ్యాఖ్యానించారు. తాము ఎప్పుడూ రాజ్యాంగాన్ని తల్లిగా భావిస్తామని కూడా ఆమె అన్నారు. ఈ వివాదాన్ని రాజకీయంగా మలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వాన్ని అపఖ్యాతి పాలుచేయాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.ఇక ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్ము మాట్లాడుతూ, రాష్ట్రపతిని అవమానించినందుకు ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ సమాజ గౌరవాన్ని కాపాడాలంటే సీఎం పదవి నుంచి తప్పుకోవాలని ఆయన అన్నారు. కేవలం క్షమాపణ చెప్పడం సరిపోదని కూడా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి బంగాల్‌ను వ్యక్తిగత రాజ్యంలా పాలిస్తున్నారని, బాద్‌షాలా వ్యవహరిస్తున్నారని కూడా ఆయన విమర్శించారు.

## మే 17న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

చేసింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లన్ రిజిస్ట్రేషన్లు ఏప్రిల్ 23 నుంచి ప్రారంభంకానున్నాయి. అంటే జేఈఈ మెయిన్ తుది విడత ఫలితాలు వెలువడిన మరుసటి రోజు నుంచే జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు మొదలవుతాయి. భారతీయ విద్యార్థులకు మే 2, 2026 వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయి. ఇక విదేశీ విద్యార్థులు ఏప్రిల్ 6 నుంచే దరఖాస్తు ప్రక్రియ మొదలవుతుంది. ఇక అడ్మిట్ కార్డులు మే 11 నుంచి మే 17 వరకు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్‌లైన్ పరీక్ష మే 17వ తేదీన రెండు పేపర్లకు రెండు షిఫ్టుల్లో జరుగుతుంది. పేపర్1 పరీక్ష ఉదయం 9 నుంచి 12 వరకు, పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు జరుగుతుంది. జూన్ 1, 2026 ఉదయం 10 గంటలకు ఫలితాలు వెల్లడవుతాయి. అనంతరం జోసా కౌన్సెలింగ్ జూన్ 2 నుంచి మొదలవుతుంది. అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణులైన వారికి ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఏఏటీ 2026) రాసేందుకు జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 2వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏఏటీ 2026 పరీక్ష జూన్ 4వ తేదీ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది. జూన్ 7న ఏఏటీ ఫలితాలు విడుదలవుతాయి.



# 16న పొనకల్ దిన, వారసంతల వేలం పాట



**జన్నారం, మార్చ్ 8 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామ పంచాయతీలో నిర్వహించే వార,దిన సంతల వేలంపాట నిర్వహించనున్నామని ఈవో రాహుల్ వెల్లడించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే దిన, వారసంతల వేలంపాటను మార్చి 16న పోన్కల్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తామన్నారు. వారసంతకు ఇరవై వేలు దిన సంతకు రూ.పదివేలు డిపాజిట్ గా చెల్లించాల్సి ఉందన్నారు. తగిన ఆసక్తి, అర్హత కలిగిన వారు ఆయా వేలం పాటలో పాల్గొనాలని ఈవో రాహుల్ కోరారు.

# మస్కాపూర్‌లో ఇందిరమ్మ నూతన గృహప్రవేశం

సర్పంచ్ దొనికెన లక్ష్మీ దయానంద్



**ఖానాపూర్ మార్చి 8(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశానికి ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ ఆదేశానుసారం ఆ గ్రామ సర్పంచ్ దొనికెని లక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొని కెన దయానందలు ప్రారంభించారు కాంగ్రెస్ ప్రభుత్వం అండతో సొంత ఇంటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పు భీమన్న అడ్వాల శంకర్ బాషెట్టి శివ రాచర్ల లక్ష్మణ్ ఎడ్లశ్రవణ్ బైరవేణి రాజేందర్ తో పాటు పంచాయతీ కార్యదర్శి కల్పన తదితరులు పాల్గొన్నారు

# సత్తెనపల్లిలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ సందర్శన




**ఖానాపూర్ మార్చ్ 8 (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ సందర్శించారు కార్యక్రమంలో భాగంగా వాడవాడల తిరుగుతూ తడి చెత్త పొడి చెత్త మురికి కాలువల పూడిక తీత నర్సరీ పసనా వాటికల తీరుతలను క్షుణ్ణంగా పరిశీలించారు మురికి కాలువలు ఎక్కడ నిలువ లేకుండా పూర్తిస్థాయిలో చివరి వరకు మురికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం 6 గంటల్లో సాయంత్రం 6 గంటలకు పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు అలాగే 100% ఇంటి పనులు వసూలు చేయాలని ప్రత్యేక కార్యక్రమం కింద ఈ నెల 15 వరకు ఇలాంటి కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహిస్తామని ఈనెల 12న సర్పంచులకు శిక్షణ కార్యక్రమం కింద ఓరియెంటేషన్ ట్రైనింగ్ నిర్మల్ జిల్లా కేంద్రంలో హాజరుకావాలని కోరారు త్వరలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాం కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు డి పి ఓ, పి.శ్రీనివాస్ తో పాటు ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు ఆ గ్రామ వార్డు సభ్యులు పరిశుద్ధ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజం అభివృద్ధిలో మహిళలే కీలక శక్తులు

– సింగపూర్ మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి



**మంచిర్యాల, 8, మార్చి (ప్రజా జ్యోతి) :** సమాజం అభివృద్ధిలో మహిళలే కీలక శక్తులని సింగపూర్ మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని శ్రీరాంపూర్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెత్తుల రాజేంద్రపాణి మాట్లాడుతూ, దేశ ప్రగతి, అభివృద్ధితో పాటు కుటుంబ అభివృద్ధిలోనూ మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. సమాజ నిర్మాణంలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, ఆరోగ్యం, విద్య, సామాజిక సేవల రంగాల్లో మహిళా కార్యకర్తలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడం దేశ పురోగతికి సంకేతమని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందిస్తున్న మహిళల కృషిని గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లెత్తుల రాజేంద్రపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ అధ్యక్షుడు గోపతి తిరుపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలికల ఆరోగ్య రక్షణకు

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో అవసరం



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 8, మార్చి (ప్రజా జ్యోతి) :** బాలికలను గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలకమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐఏఎస్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా,శిశు సంరక్షణ కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల పురపాలక మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య- మహేష్, స్థానిక కార్పొరేటర్లు సత్యవతి శ్రీనివాస్, శ్రీలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ భీష్మ తదితరులు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు ఈ



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించనున్నారు. ఈ కార్యక్రమం గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ, గర్ల్స్ హై స్కూల్, మైనారిటీ పాఠశాలలకు చెందిన మొత్తం 30 మంది బాలికలకు మొదటి రోజు వ్యాక్సినేషన్ అందించారు. ప్రతి బాలిక వివరాలను నమోదు చేస్తూ వ్యాక్సినేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో తల్లిదండ్రులకు, మహిళలకు ఈ వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, మహిళా సంఘాల ద్వారా డీఆర్‌డీఏ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలు కలిసి ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రజలకు తెలియజేయాలని కోరారు.

ముందస్తు ఆరోగ్య రక్షణలో భాగంగా బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ఎంతో అవసరమని అన్నారు. నేటి బాలికలే రేపటి పౌరులని, వారి ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

జిల్లాలో మొత్తం 8 వేల 150 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వడానికి



ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆదివారం మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట్, చెన్నూర్ కేంద్రాల్లో వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పృణ, డాక్టర్ బాలాజీ, ఆర్ఎంవోలు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ భీష్మ, డిపిఓ ప్రశాంతి, ఆర్ఎస్ పద్మ, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, సూపర్వైజర్ భారతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

# బిఎస్పి మంచిర్యాల జిల్లా కమిటీని ప్రకటించిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్





**మంచిర్యాల, 8, మార్చి (ప్రజాజ్యోతి) :** బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ఈఎన్‌టి ట్రస్ట్ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీని ప్రకటించారు.

జిల్లా అధ్యక్షుడిగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కొనసాగు తుండగా, జిల్లా ఉపాధ్యక్షులుగా బోయిన్‌పల్లి సంతోష్ కుమార్, ఉప్పరి సాగర్‌ను నియమించారు. జిల్లా కోశాధికారిగా రాచర్ల సురేష్, జిల్లా కార్యదర్శిగా ఎండి మాతిన్ ఖాన్‌ను నియమించారు. అలాగే జిల్లా ఈసీ సభ్యులుగా శెట్టి ప్రవళికను నియమించినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జోన్ ఇన్‌చార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, బాంసెప్ జిల్లా కన్వీనర్ శెట్టి శంకరయ్య, నాయకులు సిరికొండ బోస్, దాగం వాలీ హైదర్, గాజుల శంకర్, రహీం బాబా, దుర్గం గంగారాం, మడిపల్లి రాములు, కృష్ణ, శ్రీనివాస్, మహిళా నాయకురాలు కాదశి భాగ్యలక్ష్మి, ముల్కల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నితి ఆయోగ్ ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌కు ఖానాపూర్ నియోజకవర్గ పెంబి బ్లాక్

విశాఖపట్నం సెమినార్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ఖానాపూర్ మార్చి 8 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ గిరిజన నియోజకవర్గం లోని గిరిజన మండలమైన పెంబి బ్లాక్ నీతి అయోగ్ ఎంపిక నిర్మల్ జిల్లాకు గర్వకారణంఅని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు పెంబి బ్లాక్‌ను నితి ఆయోగ్ నిర్వహిస్తున్న ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌కు ఎంపిక చేశారని,ఈ సెమినార్ మార్చి 9న విశాఖపట్నంలో నిర్వహించబడుతుం దన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద అమలవుతున్న ఉత్తమ విధానాలను ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో పంచుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సౌత్ జోన్--3కు చెందిన ఆరు రాష్ట్రాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేవలం నిర్మల్, జోగులాంబ గద్వాల్ జిల్లాలు మాత్రమే ఎంపిక కావడం నిర్మల్ జిల్లాలోని పెంబి బ్లాక్ విద్య, ఆరోగ్యం, అమ్మ రక్షిత, బాలశక్తి, వ్యవసాయం, ప్రాథమిక వసతుల రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను ఈ సెమినార్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఈ కార్యక్రమానికి హాజరై పెంబి బ్లాక్‌లో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారుగిరిజన ప్రాంతమైన పెంబి మండలంలో గతంలో విద్యారంగంలో తక్కువ అక్షరాస్యత, పత్తి కోత కాలంలో విద్యార్థుల డ్రాప్‌అవుట్‌లు, ఉపాధ్యాయుల కొరత, తక్కువ పరీక్షా ఫలితాలు వంటి సమస్యలు ఉండేవి. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద గత రెండు సంవత్సరాల్లో పలు చర్యలు తీసుకున్నారు. విద్యా వాలంటీర్లను నియమించడం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం, మోడల్ పరీక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులను క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం వల్ల చదువుపై ఆసక్తి పెరిగి పదవ తరగతి ఫలితాలు 100 శాతం నమోదు అయ్యాయి.పెంబి బ్లాక్ అభివృద్ధిని పర్యవేక్షించేందుకు సీనియర్ జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. అలాగే స్వయం సహాయక సంఘాల మహిళలు కూడా పలు ఆవిష్కరణాత్మక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.బాలశక్తి, అగ్రో ఫారెస్ట్రీ, మహిళా శక్తి, అమ్మ రక్షిత వంటి కార్యక్రమాలు, అన్ని శాఖల సమన్వయంతో పెంబి బ్లాక్ ఆస్పిరేషనల్ బ్లాక్ కింద ఉత్తమ పద్ధతులలో ఒకటిగా నిలిచింది. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందడం, మట్టిపరీక్ష కార్డులు అందించడం, పోషకాహార లోపం తగ్గడం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించబడిందని కలెక్టర్ అన్నారు. ఈ విజయానికి అన్ని శాఖల సమిష్టి కృషే కారణమని అధికారులు తెలిపారు. 2024 డిసెంబర్‌లో నితి ఆయోగ్ నిర్వహించిన ర్యాంకింగ్స్‌లో దేశంలోని 500 బ్లాకుల్లో పెంబి బ్లాక్ నాలుగో స్థానం సాధించి రూ.1 కోటి ప్రోత్సాహక నగదు అందుకుంది. భవిష్యత్తులో కూడా జిల్లా పరిపాలన, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు చేసిన కృషిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అభినందించారు. విశాఖపట్నంలో నిర్వహించే ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌లో పెంబి బ్లాక్‌లో చేపట్టిన మంచి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఇతర జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక సెషన్‌లో వివరించనున్నారు.తన నాయకత్వం, పనితీరుకు నితి ఆయోగ్ నుండి ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మార్గదర్శకత్వం, సహకారానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.



# పాత ఎల్లాపూర్ పంచాయతీలో మహిళను సన్మానించిన పాలకవర్గం

**ఖానాపూర్ మార్చి 8 (ప్రజా జ్యోతి) :** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ మండలంలోని పాతఎల్లాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉప సర్పంచ్‌తో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు మహిళలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా చెన్నూర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం



**చెన్నూర్, మార్చి 8 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం అందిస్తున్న హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఉచిత కార్యక్రమాన్ని చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పెద్దింటి పద్మ శ్రీనివాస్, వైస్ చైర్మన్ నాయకుపు వినయ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరమని అ న్నారు. చిన్న వయస్సులోనే ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.తల్లిదండ్రులు తమ 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలను చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ టీకాను వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందూ వాహిని మంచిర్యాల జిల్లా సంయోజక్‌గా కర్ణకంటి రవీందర్ ఎన్నిక



**మంచిర్యాల, 8,మార్చి, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాధవ సేవాసమితి నిలయంలో హిందూ వాహిని కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో హిందూ వాహిని జిల్లా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రాంత కార్యాకారిణి సభ్యుడు కాంతాల సంతోష్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ నగర కార్యవహా పర్వతాల నర్సయ్య, సహ కార్యవహ బాపూజీ, పర్యావరణ ప్రముఖ్ చంద కిరణ్ కుమార్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో మంచిర్యాల హిందూ వాహిని జిల్లా సంయోజక్‌గా కర్ణకంటి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సహ సంయోజక్‌గా శానగొండ మణికంఠను, ప్రచార విభాగ్ బాధ్యతలను భూక్యా నరేందర్‌కు అప్పగించారు. నగర సంయోజక్‌లుగా కండె బద్రి నారాయణ, రామగిరి శ్రీనివాస్, ధారంగుల సాయి కుమార్, నాగారపు సంతోష్, మల్క ప్రతాప్‌లను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమం లో హిందూ వాహిని కార్యకర్తలు, నాయకులు పాల్గొని నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నుకో బడిన బాధ్యులు సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

# వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన అజ్మీర పురుషోత్తం నాయక్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, 8,మార్చి, (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వయోజన విద్యాశాఖ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న అజ్మీర పురుషోత్తం నాయక్ నిజామాబాద్ జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా వయోజన విద్యాశాఖ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అజ్మీర పురుషోత్తం నాయక్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అలాగే మంచిర్యాల జిల్లాల్లో అక్షరాస్యత పెంపొందించడంలో విశేష కృషి చేశారని తెలిపారు. వయోజన విద్యాశాఖ ద్వారా అనేక మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేసి నిరక్షరాస్యుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గతంలో అక్షర క్రాంతి, అక్షర సంక్రాంతి, అక్షరం భారతి, సాక్షర భారతి వంటి కార్యక్రమాల ద్వారా అనేక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన సేవలకు గాను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి పలు ప్రశంసలు, అవార్డులు అందుకున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అక్షరాస్యత పెంపొందించేందుకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు, జిల్లా అధికారి ఛాత రాజుల దుర్గాప్రసాద్, న్యాయవాది పోకల వెంకటేశ్వర్లు, జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం. సుమన్, జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్, జిల్లా క్రీడల శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నీరటి రాజేశ్వరి, గనులు--భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని ఆయన విశిష్ట సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

## - కళ్యాణ లక్ష్మి రూపంలో 5116 రూపాయలు అందజేత

నాగర్ కర్నూల్ మార్చ్ 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా చందాపూర్ గ్రామ సర్పంచ్ తిప్పర్తి పవన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ జీతం గ్రామ సంక్షేమానికి



ఉపయోగిస్తానని మాట ఇవ్వడం ద్వారా ఆదివారం ఎలిమినేటి శేఖర్ అనూష వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించి, కళ్యాణ లక్ష్మి రూపంలో 5116 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతినెల జీతం గ్రామపంచాయతీ సంక్షేమానికి ఉపయోగిస్తానని హామీ ఇవ్వడం ద్వారా నేడు ఈ రూపంలో అమలు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి నెల జీతం గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తానని పేర్కొన్నారు. సర్పంచ్ వెంట గ్రామ యువకులు తదితరులు ఉన్నారు

# మహిళా పోలీసులను సత్కరించిన: మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 08 (ప్రజా జ్యోతి): సమాజ భద్రత,చట్ట పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర ఎంతో అభినందనీయమని మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మఖ్తల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై–2 రేవతి, మహిళా కానిస్టేబుల్



చైతన్యలను ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పోలీస్ సిబ్బంది శాలువలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో మహిళల భాగస్వామ్యం రోజురోజుకు పెరుగుతూ, సమాజ భద్రతలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళా పోలీసు సిబ్బంది తమ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు విశ్వాసాన్ని కల్పిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కుటుంబ కలహాలకు సంబంధించిన కేసుల్లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ ద్వారా భార్యాభర్తలను కలిపి కుటుంబ వ్యవస్థను కాపాడడంలో మహిళా పోలీసుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మహిళల భద్రతకు నారాయణపేట జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తారని, మహిళలు ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కొల్లాపూర్ మార్చి 8 ప్రజా జ్యోతి
చౌటబెట్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం బాబు జగజీవన్ రావ్ విగ్రహం దగ్గర అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా మహిళల సమక్షంలో జరుపుకున్న ప్రతి కుటుంబంలో ధైర్యంగా నిలబడి శ్రేయస్సుకు జీవితం అంకితం చేస్తున్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన,చౌటబెట్ల కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.13వ వార్డు చౌటబెట్ల మహిళలతో కలిసి



రచ్చకట్ట దగ్గర మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు మరియు మహిళలకు శాలువలతో కౌన్సిలర్ సత్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు కౌన్సిలర్ కుటుంబంలో బరువు బాధ్యతలు తన భుజాల పైన వేసుకుని సొసైటీ సమాజంలో నా కుటుంబం తలెత్తుకునే విధంగా ఉండాలి అని కొవ్వొత్తి లా కరుగుతూ కుటుంబానికి వెలుగునిస్తూ కన్నీళ్ళని దాహంగాతీర్చుకుం టూసర్వస్వంగా జీవిస్తూ కుటుంబానికి వెలుగును చూపుతూ అదేవిధంగా కుటుంబానికి పరిమితం కాకుండా ప్రతిరంగంలో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలకు జోహార్లు స్త్రీ లేనిది జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు కంటికి రెప్పలా కాపాడే స్త్రీమూర్తికి మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవశుభాకాంక్షలు.కార్యక్రమంలో గ్రామ మహిళా మణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి సభను విజయవంతం చేయండి

ప్రజాజ్యోతి మార్చి 8 ,ఎర్రవల్లి/ఇటిక్యాల: మార్చి 10వ తేదీన సావిత్రిబాయి పూలే వర్ధంతి ను దళిత పీడిత కులాల మహిళల పోరాట దినంగా పాటిస్తూ కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలోని నల్లకుంట వాల్మీకి భవనంలో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నాం. సావిత్రిబాయి పూలే అట్టడుగు ప్రజలైనటువంటి బాలికలకు ఇక్కడున్నటువంటి మనువాద కట్టుబాట్లను బద్దలు కొడుతూ స్త్రీ చదవరాదు అనే బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా సమాజంలో ఉన్న వివక్ష అంటరానితనా నికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధురాలు, సామాజిక విప్లవకా రిని .. ఆమె చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమ సమాజ నిర్మాణానికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.. ఈ సమావేశానికి కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జయరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భీమార్మి ఇన్చార్జి మాచర్ల ప్రకాష్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ లాయర్ పూజారి శ్రీనిత తదితరులు ముఖ్యా క్తులుగా ప్రసంగిస్తారు కావున ప్రజలు మహిళలు విద్యార్థులు ప్రజాసంఘాలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం

గద్వాల మార్చి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకా ప్రత్యేక కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన టీకా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఈ టీకా కార్యక్రమం మైక్రో ప్లాన్ ప్రకారం ప్రతి పని దినంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.టీకా కార్యక్రమానికి సంబంధించిన అన్ని వివరాలను యూ–విన్ పోర్టల్‌లో నమోదు చేయాలని,సంబంధిత డీఎంఈ/టీవీవీపీ సంస్థల పేరుతో ఫెసిలిటీ బేస్డ్ సెషన్ సైట్ ద్వారా అన్ని ఎంట్రీలు నమోదు చేయాలని సూచించారు.ప్రతి టీకా సెషన్‌లో మెడికల్ ఆఫీసర్,ఏఎన్ఎమ్,ఆశ వర్కర్,వెరిఫయర్ సభ్యులతో కూడిన బృందం పనిచేస్తుందని చెప్పారు.సంబంధిత ఆసుపత్రి వద్ద కోల్డ్ చైన్ పాయింట్ లేకపోతే సమీప సీసీపీ నుండి టీకాలను అందజేస్తారని తెలిపారు. హెచ్‌పీవీ టీకా సింగిల్ డోస్‌గా ఒక్కరికి 0.5 మిల్లీ లీటర్ల మోతాదులో ఇస్తారని చెప్పారు.ప్రతి టీకా డోస్‌కు పూర్తి బాధ్యత ఉండాలని,టీకా వృథా కాకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.టీకా వేయించే ముందు బాలిక ఖాళీ కడుపుతో ఉండకూడదని తెలిపారు.వయస్సును ఫోటో ఐడీ ద్వారా నిర్ధారించాలని,అలాగే యూ–విన్‌లో ఓటీపీ నమోదు కోసం తల్లిదండ్రులు లేదా సంరక్షకుల మొబైల్ నంబర్ అందుబాటులో ఉండాలని సూచించారు.ఇప్పటికే టీకా తీసుకున్నట్లయితే సంబంధిత వివరాలను యూ–విన్‌లో నమోదు చేయాలని చెప్పారు.టీకా అనంతరం బాలికలను కనీసం 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచడం తప్పనిసరి అని తెలిపారు.టీకా తీసుకున్న బాలికల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసి లైన్ లిస్ట్ నిర్వహించాలని చెప్పారు.ఇప్పటికే ఇంటింటి సర్వే ద్వారా జిల్లాలో 14 ఏళ్ల వయస్సు గల 7,103 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు.గద్వాల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు అలంపూర్ క్రాస్ రోడ్డులోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి,అలంపూర్ సీహెచ్‌సీ లో కూడా ఈ టీకా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి,స్థానిక కౌన్సిలర్ నరసింహులు,డీఎం హెచ్వో సంధ్య కిరణ్మయి, జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి సిద్ధప్ప,ఆర్ఎంఓ హేమలత,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# పాలమూరు సాగునీటి ప్రాజెక్టులపై.. ప్రత్యేక దృష్టి

## -పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 20 నెలల్లో పూర్తి చేస్తాం
## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
## - సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి

నాగర్ కర్నూల్ మార్చి 8( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
పాలమూరు ప్రాంతానికి చెందిన ముఖ్య సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి ప్రత్యేక దృష్టి సారించి..రైతులకు త్వరగా సాగునీటి ప్రయోజనాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర సాగునీటి, సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించగా, ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను వచ్చే 20 నెలల్లోపూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, కొయిలసాగర్ సాగునీటి ప్రాజెక్టుల పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగా వినియోగించుకుంటామని, ఒక్క బొట్టు కూడా వృథా కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది కాలంలో కల్వకుర్తి ప్రాజెక్టుకు రూ.909 కోట్లు, నెట్టంపాడు ప్రాజెక్టుకు రూ.252 కోట్లు, భీమా ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, కొయిలసాగర్ ప్రాజెక్టుకు రూ.185 కోట్ల కేటాయించామని చెప్పారు. ఈ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేసేందుకు భూసేకరణ మరియు పునరావాస చర్యలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల కోసం భూసేకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ పనుల కోసం జూన్ 2 నాటికి రూ.5,000 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.2014 తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు.పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో నీటి ఎత్తిపోతల పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలం కు మార్చడం వల్ల ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం జరిగిందని అన్నారు. ఇదే విధంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో తుమ్మిడిహట్టి స్థానంలో మేడిగడ్డను ఎంచుకోవడం కూడా తెలంగాణ రైతులకు అన్యాయం చేసిన నిర్ణయమని ఆయన



వ్యాఖ్యానించారు.
ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అవసరమైన నిధులను కేటాయించి ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు. అన్ని పనులు పారదర్శకంగా, చట్టబద్ధంగా చేపడతామని స్పష్టం చేశారు.
కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని రైతులకు నీటి అందుబాటు, పంటల ఉత్పత్తి పెరుగుదల మరియు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కేంద్రిత విధానాలతో ముందుకు సాగుతోందని తెలిపారు.
పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు గత ప్రభుత్వం రూ.35,200 కోట్లకు పరిపాలనా అనుమతి ఇచ్చి సుమారు రూ.27,000 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన అన్నారు. 2023 సెప్టెంబర్‌లో ఒక పంపును కేవలం గంటపాటు మాత్రమే నడిపారని, ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని విమర్శించారు.ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగి రూ.55,000 కోట్లకు పైగా చేరిందని, డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ కలుపుకుంటే మొత్తం వ్యయం రూ.80,000 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. అయినప్పటికీ ఈ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటివరకుపాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కోసం రూ.7,161 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ప్రాజెక్టు పనులకు రూ.6,718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావాసానికి రూ.63.65 కోట్లు మరియు ఇతర పనులకు రూ.94 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.
జూరాల ప్రాజెక్టు డీసిల్టింగ్
ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో డీసిల్టింగ్ పనులను వెంటనే చేపట్టాలని సాగునీటి శాఖ అధికారులకు మంత్రులు ఆదేశించారు. 1995లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు మొదట 11.94 టీఎంసీల స్థూల నిల్వ సామర్థ్యంతో రూపుదిద్దుకున్నప్పటికీ, కాలక్రమేణా మట్టికూడిక కారణంగా ప్రస్తుతం సుమారు 9 టీఎంసీలకు తగ్గిందని తెలిపారు.డీసిల్టింగ్ ద్వారా తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో వినియోగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు.
తెలంగాణకు కృష్ణా నదిలో ఉన్న హక్కు మేరకు నీటిని పూర్తిగావినియోగించుకుంటామని మంత్రి మళ్లీ స్పష్టం చేశారు. ఇటీవల ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 148.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదు కావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. అలాగే సుమారు 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో దాదాపు రూ.20,000 కోట్లు నేరుగా జమ చేశామని చెప్పారు.
ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇరిగేషన్ శాఖ సెక్రటరీ ఈ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# శేషాద్రి ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

## టిపిటిఎఫ్ పూర్వ రాష్ట ప్రధాన కార్యదర్శి మనోహర్ రాజు.

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 08 (ప్రజా జ్యోతి)
శేషాద్రి గారు విశ్వసించిన శాస్త్రీయ భావజాలాన్ని సమ సమాజాన్ని నిర్మించడమే అతనికి అర్పించి నిజమైన నివాళి అని నారాయణపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన శేషాద్రి సంతాప సభలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మనోహర్ రాజుగారు పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి పాతిక సంవత్సరాలు గడిచిన గ్రామీణ ప్రాంతానికి అంతంత మాత్రమే పాఠశాలలు విస్తరిస్తున్న కాలంలో శేషాద్రి గారు తన అపూర్వ మేధస్సుతో గణితశాస్త్రంలో పరిపూర్ణతను సాధించారనీ, తన మేధస్సు గణిత శాస్త్రానికి మాత్రమే పరిమితంగాక సమాజంలోని రుగ్మతలు పోవాలని వాటికి పరిష్కారాలను చూయించే మార్గాలను అన్వేషించారన్నారు. సమాజాన్ని, విద్యార్థులను చైతన్యం చేయడానికి ఉపాధ్యాయ రంగమే సరైనదని భావించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు అన్నారు. విద్యార్థులకు విద్యా బోధనలకు మాత్రమే పరిమితం కాకుండా సామాజిక చైతన్యాన్ని కూడా అందించారన్నారు. ఉద్యోగరంగంలోకి రాకంటే ముందు నుండే చిత్రకారుడుగా కార్డునిష్టుగా విద్యార్థి నేతగా, రాజకీయ నేతగా సమాజానికి సేవలందించారూ అన్నారు. ఉపాధ్యాయ సంఘం నిర్మాణంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలో విశేషమైన కృషి సల్పినారన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నారాయణమ్మ గారు మాట్లాడుతూ సమాజం పట్ల విద్యార్థులు ఎలా మెలగాలి స్త్రీల పట్ల సమానత్వంతో ఎలా వ్యవహరించాలో బోధించారన్నారు సమాజంలో ఉన్న






అసమానతలకు వ్యతిరేకంగా పనిచేయడమే తనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ సంతాప సభలో శేషాద్రి గారి మిత్రులు ఎం కృష్ణ, బి రాము, ఎం హనుమేష్ టి సాగర్ లు ప్రసంగిస్తూ శేషాద్రి ఆర్థిక స్తోమత దృష్ట్యా సమాజంలోని అసమానతలు తొలగాలని పనిచేసే అవసరము అతనికి లేకపోయినప్పటికీ ఒక సైద్ధాంతిక అవగాహనతో చివరి వరకు నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరించిన వ్యక్తి అని కొనియాడారు. అంతకుముందు టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి గారి సహచరీ ఊట్కూర్ ఎంఈఓ మాధవి మేడం, టిపిటిఎఫ్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మహమూద్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కొంకల నారాయణ, టి పి టి ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్,ఎస్ ఎల్ టి ఏ జిల్లా అధ్యక్షులు యశ్వంత్ యుటిఎఫ్ నాయకులు బాలాజీ, కాశీనాథ్, ఉపాధ్యాయులు రాజేందర్, వెంకట్, వెంకటప్ప ,రమేష్ తదితరులు పాల్గొన్నారు. పుస్తకావిష్కరణ

# జాతీయ స్థాయి నెట్‌బాల్ టోర్నమెంట్‌కు ధన్వాడకు చెందిన డా రామ్ మోహన్ గౌడ్ టెక్నికల్ ఆఫీషియల్‌గా నియామకం

ధన్వాడ మార్చి 8(ప్రజా జ్యోతి)
నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలానికి చెందిన డా ఎం రామ్ మోహన్ గౌడ్ గారు జాతీయ స్థాయిలో మరో గొప్ప గుర్తింపు పొందారు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నగరంలో ఉన్న సెజ్ యూనివర్సిటీలో మార్చి 9 నుండి 13 2026 వరకు నిర్వహించబడుతున్న ఆల్ ఇండియా



ఇంటర్ యూనివర్సిటీ పురుషుల నెట్‌బాల్ టోర్నమెంట్‌కు ఆయనను టెక్నికల్ ఆఫీషియల్‌గా నియమించారు
జాతీయ స్థాయి క్రీడా పోటీలలో టెక్నికల్ ఆఫీషియల్‌గా బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం నారాయణపేట జిల్లాకు గర్వకారణంగా మారింది డా రామ్ మోహన్ గౌడ్ గతంలో కూడా క్రీడా రంగంలో విశేష సేవలు అందిస్తూ గుర్తింపు పొందారు
ఈ సందర్భంగా ఆయనను గ్రామ సర్పంచ్ జ్యోతి రామచందర్ గారు అమేచ్యూర్ నారాయణపేట నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ రమేష్ గారు కొండాపూర్ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం రాజారాం గారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు జాతీయ స్థాయిలో జిల్లా పేరు ప్రతిష్టలు పెంచినందుకు గ్రామ ప్రజలు క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేశారు

# పాతపల్లి బీజేపీ నాయకుల చేత 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్‌కు సన్మానం

ధన్వాడ మార్చి 8(ప్రజా జ్యోతి)
నారాయణ పేట మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్‌ను పాతపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఎన్నికల సమయంలో సత్య రఘుపాల్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న పాతపల్లి బీజేపీ నాయకులు తాజాగా ఆయనను కలుసుకుని అభినందనలు తెలిపారు





ఈ సందర్భంగా నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని సత్య రఘుపాల్ ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుంకు ఉమేష్ కుమార్ వెంకటేష్ గౌడ్ రాజేష్ తిరుపతి కురుమూర్తి చిన్న శీను అంజప్పతో పాటు హంపిపీఠాధిపతి ముఖ్య శిష్యుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పెంచిన వంట గ్యాస్ ధరలను ఉప సంహరించుకోవాలి

కొల్లాపూర్ మార్చి 8 ప్రజా జ్యోతి
కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు వంట గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఆ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు మరియు సిఐటియు మండల కార్యదర్శి శివలీల రైతు సంఘం మండల కార్యదర్శి ఎల్లగౌడ్ మాట్లాడుతూ. కేంద్ర లో



ఉన్న బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచడం అన్యాయమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుకగా ఈ ధరలు పెంచారని ఎద్దేవా చేశారు కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు నిత్యవసర వస్తువుల ధరలు నిరంతరం పెంచుకుంటూ పోతుందని అట్లాగే ధనవంతులకు ఆదానీ అంబానీ లాంటివారికి కార్పొరేట్ శక్తులకు అనుకూలమైనటువంటి విధానాల అవలంబిస్తుందని అన్నారు సామాన్య ప్రజలపై నిరంతరం బారాలు వేస్తూ ధనవంతులకు కొమ్ము కాస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు కారు చౌకగా రావాల్సినటువంటి సిలిండర్ ధర గతంలో 400 ఉన్నది ఇప్పుడు 1000 పైచిలుకే ఉన్నది ఈ పది సంవత్సరాల కాలంలో జీఎస్టీ పేరుతో వ్యాట్ పేరుతో నిరంతరం సామాన్య ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తూ ఉన్నారని అన్నారు పేద ప్రజలు వాడుకునే గృహ సిలిండర్ ధర 60 రూపాయలు పెంచారని కమర్షియల్ హోటల్లో వాడుకునేటువంటి సిలిండర్ ధర 120 రూపాయలు పెంచారని ఈ పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకొని సాధారణ జనానికి న్యాయం చేయాలని లేనిచో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ బత్తిని రాజు కార్మికులు మహిళలు మమత దేవమ్మ పద్మ లక్ష్మీ అంబులమ్మ పాలెం దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న సోమనాద్రి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 08:
వడ్డేపల్లి మండలం శాంతి నగర్ మున్సిపాలిటీలో మల్లికార్జున్ కుమారుడు వివాహానికి మల్లికార్జున్ ఆహ్వానం మేరకు ఆదివారం జరిగిన వివాహానికి హాజరై పరశురాముడు శైలజ నూతన వధూవరులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు. ఈ కార్యక్రమంలో కాశపోగు బీచూపల్లి,జీ. వెంకటేశ్వరులు,బి.మహేష్,సిరాజ్ మిర్జా,జేసీబీ మధు,బి.మధు లెట్టి, బి.రాంప్రతాప్ నాయుడు,కె.లక్ష్మణ మరియు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ జిల్లా కీసరగుట్టలో రామలింగేశ్వర స్వామి దర్శనం

- అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మకు సత్కారం



**హనుమకొండ మార్చి 08 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లా కీసరగుట్ట గ్రామంలో ఉన్న కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ను తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆయనకు ఆలయ ప్రాంగణంలో ఘన స్వాగతంపలికారు. దేవస్థానంలో గంగు ఉపేందర్ శర్మసమక్షంలో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు శాలువాతో ఆయనను సత్కరించి వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా అర్చకులు మరియు దేవాలయ ఉద్యోగులు తమ న్యాయ సమ్మతమైన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందగలిగారని తెలిపారు. అర్చకుల హక్కుల కోసం జేఏసీ చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబలకు పరామర్శ



**శాయంపేట మార్చి 8 ప్రజాజ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బుర్రి సాంబయ్య, మహమ్మద్ యాకూమియా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ తుడుం రాజు మరియు వార్డ్ మెంబర్లు వారి ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు నాలిక వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరం సాయిలక్ష్మీ, కోడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కానిస్టేబుల్‌కు సన్మానం



**శాయంపేట మార్చి 8 ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ స్రవంతి ని ఎస్సై పరమేశ్వర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళ లేనిదే సృష్టి లేదన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ మహిళా శక్తిని చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రాజు, చందు మురళి పాల్గొన్నారు.

## డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌కు ఘన సన్మానం



**శాయంపేట మార్చి 8 ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో ఉన్న రవీంద్ర భారతిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శాయంపేట గ్రామానికి చెందిన ఆనంద అర్పిణికి కార్యక్రమం నిర్వాహకులు మహిళలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించడం తో పాటు ఒక మెమెంటో ఒక సర్టిఫికెట్ బహుకరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహితలు మాట్లాడుతూ ఈ గౌరవం మా అర డజను మందికి మాత్రమే పరిమితం కాదని మహిళలు అయి ఉండి ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ పవిత్రమైన నర్సింగ్ వృత్తి ని స్వీకరించి సమాజం బాగు కోసం పనిచేస్తున్న ప్రతి యొక్క నర్సింగ్ సిబ్బందికి అంకితం అని తెలిపారు. ఈ సందర్భంగా మహిళల కోసం ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కార్యక్రమం నిర్వాహకులు జన్ను రాజు సహకారం అందించిన ప్రతి యొక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత

- ఇద్దరు అరెస్ట్ - 65.70 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం

**హసన్‌పర్తి, మార్చి 8 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్లులో ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులను హసన్‌పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ చేరాలు తెలిపిన వివరాల ప్రకారం పై అధికారుల ఆదేశాల మేరకు శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో గస్తీ నిర్వహిస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ రవి, పోలీసు సిబ్బంది బావుసింగ్, దేవేందర్, కరుణాకర్, నాగరాజు విశ్వసనీయ సమాచారం ఆధారంగా తెల్లవారుజామున ఒక గంట సమయంలో మిల్లుపై దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల గ్రామానికి చెందిన అనుగం రమేష్, ఎర్రగట్టుగుట్టకు చెందిన నూక రాజేంద్రప్రసాద్ లను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 65.70 క్వింటాళ్ల బియ్యం (146 బస్తాలు) స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ సుమారు రెండు లక్షల ముప్పై వేల రూపాయలు ఉంటుందని వెల్లడించారు. నిందితులు కిలోకు పది రూపాయలకు కొనుగోలు చేసి ముప్పై ఐదు రూపాయలకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని సరఫరా చేసిన వారిగా చిత్తారి ఎర్రగట్టు, సిరిగిరి తిరుపతి, సిరిగిరి నాగరాజు పేర్లు వెల్లడించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పంచనామా నిర్వహించి బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ చేరాలు తెలిపారు.

## వాహనాల వేలం పాట

**శాయంపేట మార్చి 8 ప్రజా జ్యోతి :** పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలను వేలంపాట వేస్తున్నట్టు ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. నేరాలపై పట్టుబడిన వాహనాలను వరంగల్ రూరల్ జిల్లా ప్రొఫెషనరీ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఈనెల 10న వాహనాలను వేలంపాట వేస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు పరకాల నందు వాహనం యొక్క ఆఫ్ సెట్ ప్రైస్ పై 50 శాతం డిపాజిట్ గా చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## నిఖిల్ చేతన కేంద్రం సద్గురు అనిల్ జోషి గురూజీ దంపతుల అమ్మవారిని దర్శించారు





**హనుమకొండ, మార్చి 08 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా శ్రీ భద్రకాళి అమ్మవారిని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నిఖిల్ చేతన కేంద్రం నుండి సద్గురు అనిల్ జోషి గురూజీ దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అనిల్ జోషి గురూజీకి దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, మోత్కూరి మయూరి రామేశ్వరరావు, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవాలయ మహామండపంలో భక్తులను ఉద్దేశించి సద్గురు అనిల్ జోషి గురూజీ అనుగ్రహ భాషణం చేశారు. ఆదివారం కావడంతో దేవాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు అనిల్ జోషి గురూజీ ఆశీస్సులు పొందారు. రామల సునీత కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## సన్నూరూ గ్రామపంచాయతీ కార్యాలయం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

సర్పంచ్ చిన్నపాక రజిత





**రాయపర్తి మార్చి 8 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం సన్నూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది .అందుకు ఊరులో ఉన్న గ్రామ సర్పంచి మరియు వార్డ్ మెంబర్స్ వివో అధ్యక్షురాలు ఉపాధ్యక్షురాలు గ్రామంలో మహిళ లు సన్నూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. స్థానిక ఉపసర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి మరియు ఊరిలోని పెద్దలు గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## హెచ్‌పివి టీకా మహిళల్లో గర్భాశయ గ్రీవా క్యాన్సర్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది




జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. మల్లిఖార్జున రావు

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08 (ప్రజాజ్యోతి) :** హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) టీకా మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ గ్రీవా క్యాన్సర్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. కె. మల్లిఖార్జున రావు అన్నారు. ఆదివారం డిఎంహెచ్‌ఓ డా. కె.మల్లిఖార్జున రావు పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. మల్లిఖార్జున రావు మాట్లాడుతూ ఈ టీకా కార్యక్రమం ద్వారా యువతులకు చిన్న వయస్సులోనే రక్షణ కల్పించి, నిరోధక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి, టీకా కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. అలాగే అర్హులైన లబ్ధిదారులను సమీకరించడం, సురక్షితంగా టీకాలు ఇవ్వడం మరియు యు - విన్ పోర్టల్‌లో ఖచ్చితమైన నమోదు చేయడం పై వైద్య అధికారులు మరియు ఫీల్డ్ సిబ్బందికి సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో డా.నరేందర్ డి.సి.హెచ్.ఎస్, డా పరమేశ్వరి మెడికల్ సుపరింటెండెంట్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్యాంకుమార్, మెడికల్ ఆఫీసర్లు డా. ఉష, డా. గాయత్రి, ఎంపీడీఓ రవీందర్ సూరి, ఎంపీఓ త్రినాథ్ రెడ్డి, ఎంఈఓ నర్సయ్య, సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ కిరణ్, వార్డు సభ్యులు దస్తగిరి, శ్రీకాంత్, మమత, సునీల్, అనుష, సుధాకర్, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నారిమణులు అన్ని రంగాలలో రాణించాలి

- గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- రొయ్యూరు గ్రామ సర్పంచ్ కావిరీ అర్జున్




**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏటూర్ నాగారం మండలంలోని రోహిరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో మహిళలకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు అనంతరం 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో గ్రామంలో కాలువల పూడికతీత పనులు చేపట్టారు. గ్రామంలో సేవలందిస్తున్న మహిళా సిబ్బంది పారిశుద్ధ కార్మికురాలు వరలక్ష్మి . గ్రామ ఏఎన్ఎం రమ్య. వారి సేవలను గ్రామ సర్పంచ్ కావిరీ అర్జున్ కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావిరి అర్జున్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ కార్మికురాలు వరలక్ష్మి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఎంతో కృషి చేస్తున్నారని, అలాగే గ్రామ ఏఎన్ఎం రమ్య ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అదేవిధంగా రోహిర్ గ్రామంలో అమలవుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలోని మూడో వార్డులో పరిశుద్ధ పనులు. రెండో వార్డ్‌లో చెత్త పిచ్చి మొక్కలు తొలగింపు. 8వ వార్డులో సైడ్ కాలువలో ఉన్నటువంటి మట్టి చెత్త తొలగింపు. సైడ్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ఈ పనుల వల్ల గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు దోమలు వ్యాధులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ కావిరి అర్జున్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుదారి మహేష్. వార్డు సభ్యులు కొండ గొర్ల తిరుపతి. దొంగిరి రఘు. ఆకుదారి వెంకట మహాలక్ష్మి. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగ్రి మధుబాబు. సోదారి కుమార్. గ్రామ పెద్దలు, కొండ గొర్ల పోశయ్య. సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు. జిల్లాలోని రఘునాథపల్లి మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. వంటశాలను సందర్శించి, భోజనం తయారీ విధానం, నాణ్యత, పరిశుభ్రత వంటి అంశాలను పర్యవేక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం అందిస్తున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి ఒక్కరి హాజరు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పది విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు ఎలా సన్నద్ధం అవుతున్నారు అని ఆరా తీశారు. విద్యార్థులు సమయానికి తిని, సరిగా నిద్ర పోవాలని, క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ పర్యవేక్షణలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీలత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 08 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం స్టేషన్ ఘనపూర్‌లో విస్తృతంగా పర్యటించి పలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని సందర్శించి, ఆసుపత్రి పరిసరాలు, మందులను, టాయిలెట్స్, వార్డ్ నిర్వహణ, ఇలా ప్రతీ అంశాలని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతీ వార్డ్ పరిశుభ్రంగా ఉండాలని, సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని శానిటేషన్, తదితర అంశాల మీద వైద్య అధికారులకు కలెక్టర్ పలు సూచనలను తెలిపారు. అనంతరం వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ వైద్యం తీసుకుంటున్న రోగుల దగ్గరికి కలెక్టర్ వెళ్లి వారి అనారోగ్య సమస్యలను తెలుసుకొని, అందుకు తగ్గ వైద్యం అందుతుందా లేదా, సమయానికి డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ ఎక్స్ రే సేవలను వెంటనే, డయాలసిస్ సేవలను కూడా వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకరావాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న100 పడకల ఆసుపత్రి ని పరిశీలించి ఇప్పటివరకు ఎంత మేరకు నిర్మాణ పనులు అయ్యాయి ఇంకా ఏమిమి పనులు పెండింగ్ లో ఉన్నాయన్న వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించి ప్రతీ గది నిర్వహణని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించి కార్యాలయ నిర్వహణ మీద, పరిసరాల పరిశుభ్రత మీద మున్సిపల్ కమిషనర్ కి కలెక్టర్ పలు విషయాలను తెలియజేశారు. అలాగే కొత్తగా ఎన్నికయిన మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులు కలెక్టర్ ని కలవగా వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**ఏటూర్ నాగారం మార్చి 08 ప్రజాజ్యోతి :** ఏటూరు నాగారం మండలం, ఆకులవారిఘనపురంలో కరెంటు ఆఫీస్ ముందు సిఆర్ఆర్ నిధులు 10 లక్షల రూపాయలతో మంజూరైన నూతన సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ పనులను ఆదివారం ఏటూరు నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ప్రారంభించారు. ఏటూరునాగారం మండల కేంద్రానికి సీసీ రోడ్లు. సైడ్ డ్రైనేజీ పనుల అభివృద్ధి అభ్యున్నతకై అధిక నిధులు మంజూరు చేస్తున్న మంత్రి సీతక్క కృషి పట్ల గ్రామ ప్రజలు, కృతజ్ఞతలు. తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, వార్డ్ మెంబెర్ ముమ్మానేని రమేష్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గోపాల్, ముజామిల్, తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై మహిళా సభ్యుల ఆధ్వర్యంలో అవగాహన

గ్రామ సర్పంచ్ చెవ్వ హేమలత



**రాయపర్తి మార్చి 8 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం, గట్టికల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చెవ్వ హేమలత, మహిళా సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై అవగాహన మరియు ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి ప్రతిజ్ఞ చేయడమైనది.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి
- చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలి
- పసర ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్



**గోవిందరావుపేట/ములుగు స్టాఫ్ రిపోర్టర్ ప్రజా జ్యోతి మార్చి 08 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పసర పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్ ఆధ్వర్యంలో "ఆదివారం క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌హెచ్‌ఓ తాజుద్దీన్ పోలీసు అధికారులు స్టేషన్ సిబ్బంది పోలీసులు స్టేషన్ పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని ప్రజలకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచడం, గ్రామాలను స్వచ్ఛంగా ఉంచడం కోసం ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా రోడ్లు, పోలీస్ స్టేషన్ పరిసరాలు. ప్రజా ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్. పిఎస్ఐ ఆంజనేయులు, ఎస్ఐ నాగరాజు, ఎస్ఐ వీరయ్య, ఏఎస్ఐ నరోత్తంరెడ్డి, టీజీఎస్పీ ఆర్ ఎస్ఐ లాల్ మహ్మద్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండెంగతో కోతులకు చెక్

## - సర్పంచ్ వినూత్న చర్యతో గ్రామస్తులకు ఊరట



**తుంగతుర్తి, మార్చి 8, (ప్రజా జ్యోతి):** గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ వినూత్న చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కోతులను తరిమికొట్టేందుకు గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య కొండెంగను (లాంగూర్) ఉపయోగించి గ్రామంలో తిరగబెట్టేలా ఏర్పాటు చేశారు. కొండెంగను చూసి కోతులు భయపడి గ్రామం నుంచి దూరంగా పారిపోతున్నాయి. కోతులు ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలు దోచుకోవడం, పంటలను నాశనం చేయడం వంటి సమస్యలతో గ్రామస్తులు చాలా కాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ఎల్లయ్య వెంటనే చర్యలు తీసుకుని కొండెంగ సహాయంతో కోతులను తరిమించే ప్రయత్నం చేశారు. సర్పంచ్ తీసుకున్న ఈ వినూత్న చర్యతో కోతుల బెడద తగ్గి గ్రామస్తులకు కొంత ఊరట లభించింది. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, గ్రామ కార్యదర్శి వీరేందర్, గ్రామ పాలక వర్గాన్ని, (వార్డు సభ్యులు), గ్రామపంచాయతీ సిబ్బందిని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

# మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## - మహిళల గొప్పతనానికి వందనం - సర్పంచ్ చేతుల మీదుగా ఘన సత్కారం - తూర్పు గూడెం గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**తుంగతుర్తి, మార్చి 8, (ప్రజా జ్యోతి):** మహిళలు కుటుంబం మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన లో కృషి చేస్తున్నారని గ్రామ సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీలను గ్రామ సర్పంచ్ ఘనంగా సత్కరించి, కేతిరెడ్డి విజయ సేనారెడ్డి జ్ఞాపకార్థం వారి కూతుర్ల సహకారం తో షీల్డ్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.... మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్లు కాదనీ, మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా గ్రామంలో గ్రామ పాలనను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారధ్యంలో డబల్ బెడ్ రూమ్ ల కేటాయింపు, రేషన్ కార్డులు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఎన్నో పథకాలు మహిళా పేర్ల మీద ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మి అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే అసలు విజయం

## - గర్భాశయ క్యాన్సర్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**తుంగతుర్తి, మార్చి 8,(ప్రజా జ్యోతి):** మహిళల గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ ప్రధాన కారణమని, గర్భాశాయ కాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యగా నివారించవచ్చని తుంగతుర్తి ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా పాల్గొని హెచ్ పి వి టీకాను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో 14 సంవత్సరాల ఆడపిల్లలు విధిగా వేయించుకోనీ భవిష్యత్ లో గర్భశాయ క్యాన్సర్ రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం భవిష్యత్ స్త్రీ జాతికి గర్భశాయ క్యాన్సర్ రాకుండా చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ... ఈ వాక్సిన్ అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా హాస్పిటల్ లో 14 సంవత్సరాల బాలికలకు వేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దీని వాళ్ళ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ ప్రియ, డాక్టర్ సాయి అశ్విని, డాక్టర్ లింగమూర్తి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ నాగమణి, ఫార్మసిస్ట్ శోభ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ మహిళా కార్మికులకు సన్మానం



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 08 (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలోని నారాయణగిరి రోడ్డులో ఉన్న మోడల్ స్కూల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులను ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ మాట్లాడుతూ మోడల్ స్కూల్ మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, వారిని పర్మనెంట్ చేసి చట్టబద్ధ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతగల్ల నర్సింహులు, పి. బాలయ్య, చింతల లావణ్య, డబ్బీకార్ రమాదేవి, వట్టిపెల్లి బాలమణి, సోమవారం లావణ్య, ధరావత్ లావణ్య, భూక్య వైశాలి, గవ్వల మాధురి, ముద్దంగుల లావణ్య, మన్నే సరోజ, భోగ్యా కళ్యాణ్, కేతావత్ శిరీష, బానోత్ రాజేశ్వరి, వర్షిత తదితరులు పాల్గొన్నారు.


### సమాజ నిర్మాణంలో భాగస్వామిగా

# మారిన మహిళలు అన్నింట పోటీపడాలి

## - టీఎన్జీవో యూనియన్ - కోదాడ యూనిట్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**కోదాడ టౌన్, మార్చి 08 ( ప్రజా జ్యోతి):** కోదాడటీఎన్జీవో యూనిట్ సంఘ ప్రాథమిక సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అటు ఇంట్లో గృహిణీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ,ఇటు ఉద్యోగం లో రాణిస్తూ సమాజంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు టీఎన్జీవో కోదాడ యూనిట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సమాజంలో మహిళలు ఎదుగుతున్న తీరు, అధిగమిస్తున్న సవాళ్లను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన టీఎన్జీవో కోదాడ యూనిట్ సంఘ ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్ లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులు బత్తిని మమత, రమాదేవి, రాధిక, మాతంగి స్రవంతి, నసీమ, మంజుల, కందుల ఝాన్సీ, దున్న లావణ్య, మాధవి, అరుణ, పిడమర్తి సునీత, పులిపాటి లావణ్య, లక్ష్మీ, శ్రీధర్, వేంకటనగేష్, మట్టపల్లి మహేశ్, గంటెపొంగు విక్రమ్ సాయిరాంరెడ్డి, పులి శ్రీనివాస్, రుద్రాక్షి భాస్కర్, రాజేష్, జగదీష్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



### ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం

# రాష్ట్ర అధ్యక్షురాలిగా జానకి రెడ్డి నియామకం

## - ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయం కృషి చేస్తా: జానకి రెడ్డి



**నాగార్జునసాగర్, మార్చి 8 ప్రజాజ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న శ్రీమతి జానకి రెడ్డిని ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వోరగంటి ఆనంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో మహిళా ఉద్యమకారులు పోషించిన పాత్ర వెలకట్టలేనిదని,వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ఈ నియామకం జరిగినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా విభాగం బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను ఉద్యమకారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,వారి గొంతుకగా నిలబడతాను అలాగే క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి మహిళా ఉద్యమ కారిణికి అండగా ఉంటాను,తమపై నమ్మకంతో మహిళా దినోత్సవం సందర్భంగా ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు వోరగంటి ఆనంద్ కు జానకి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## - ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలకు ఘన సన్మానం - మహిళలే సృష్టికర్తలు వారే ప్రగతికి వారధులు - నందికొండ మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ సుమన్







**నాగార్జునసాగర్ మార్చి 08 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నందికొండ పురపాలక సంఘం పరిధిలో నిర్వహించారు, పట్టణ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు పారిశుద్ధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ సుమన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి,ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రతి మహిళా సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందాలి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలు పురుషులతో పోటీపడి అన్ని రంగాల్లో అత్యున్నత పదవులు సాధిస్తుండటం గర్వకారణమని అన్నారు. మహిళలు లేనిదే సృష్టి లేదని,వారు కొనియాడారు. ఈ వేడుకల్లో పాలకవర్గం సభ్యులు,వీరితో పాటు రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఆలేరు మార్చి 8 ప్రజా జ్యోతి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు ఏరియా హాస్పిటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పార్టీ కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, యాట శివ, బీజాని కళ్యాణి మధు ఆధ్వర్యంలో హాస్పటల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు మరియు సిబ్బందికి అంతర్జాతీయ మహిళా శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అలాగే వారి సహకారం హాస్పటల్లో ఎల్లప్పుడూ సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ స్వప్న రాథోడ్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### రేస్ ఐఐటీ, మెడికల్ అకాడమీలో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు








**కోదాడ టౌన్, మార్చి 07 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని రేస్ ఐఐటి మెడికల్ అకాడమీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత రెడ్డి ని అధ్యాపక బృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. విద్యార్థిలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, శివశంకర్, సిరికొండ శ్రీనివాస్, సాంబశివరావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

### వధూవరులను ఆశీర్వదించిన

# కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**ఆలేరు మార్చి 8 ప్రజా జ్యోతి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన గాజుల పరమేశ్వర్ వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పారునంది భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కోర్కొపుల కిష్టయ్య హాజరై ఆదివారం వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పండరి, గాజుల దశరథ, గడ్డమీది నరేష్, నల్ల మాస మధు, గాజుల అంజయ్య, యాదగిరి, మస్తాన్, రాజు ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# డైరీలు ఆవిష్కరణ

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి



**ఆలేరు మార్చి 8 ప్రజా జ్యోతి** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పారునంది భాస్కర్,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభిమానంపై ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా పద్మావతి ఫంక్షన్ హాల్ లో డైరీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, మాజీ ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్, నాయకులు నల్ల మాస మధు, గాజుల అంజయ్య, మస్తాన్, నరసయ్య, వెంకటేష్, రాజు, సురేష్, యాదగిరి, నర్సింగరావు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్



**ఆలేరు మార్చి 8 ప్రజా జ్యోతి** పెంచిన వంటగ్యాసు సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ కట్టెల పొయ్యితో వంట చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి ప్రజలపై అదనపు ఆర్థిక భారాలను మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు అడివయ్యా, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు బాల మల్లేష్ టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, నాయకులు పిన్నపురెడ్డి ,రాఘవరెడ్డి, కొమరయ్య ,గోపాల్, రెడ్డి ,అంజయ్య ,కుమార్, సత్తయ్య, కొమురయ్య ,సంపత్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆకాశంలో సగమై

# అన్నిరంగాల్లో అగ్రభాగమై నడిపిస్తున్న మహిళ

## - మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట - ఎమ్మెల్యే బిఎల్ఆర్ - జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళమణు లకు ఘన సత్కారం




**మిర్యాలగూడ, మార్చి 08,( ప్రజాజ్యోతి ):** మహిళ అంటే వంటింటికే పరిమితమనేది...అది ఒకప్పటి మాట..ఇంటిని చక్కదిద్దె ఇల్లాలు నుండి.. దేశాన్ని నడిపేనాయకురాలిగా స్త్రీ తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. అన్ని రంగాల్లో దూసుకుపో తుందని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మినీ రవీంద్రభారతిలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, సతీమణి మాధవి లతో కలిసి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యత్ర నార్యంతు పూజ్యంతే.. రమంతే తత్రదేవతః అంటే ఎక్కడ మహిళలకు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని అర్ధమని మన భారతీయ సంస్కృతిలో మహిళకు అంతటి ఉన్నత స్థానం కల్పించారని అన్నారు. ఆ గౌరవాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి మహిళ అభివృద్ధి పథంలో పయనిస్తూ తమ కలలను సాకారం చేసుకో వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయాల్లో కూడా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందజేసి ప్రభుత్వం సహాయపడుతుం దన్నారు.మహిళలను బస్సులకు, పెట్రోల్ బంకు లకు యజమానులుగా చేయడమేగాక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు ప్రతి ఆడబిడ్డ ను ఉన్నత చదువులు చదివించి, వారికి ధైర్యాన్ని నూరిపోయాలన్నారు. చదువుకున్న ప్రతి అమ్మాయి తన కాళ్ళ మీద తాను నిలబడాలని కోరుకున్నారు. డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన నిర్ణయాలు తీసుకుని సమాజం లో గౌరవంగా బ్రతకాలన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన చట్టాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి మహిళ భయం లేకుండా తిరిగే వాతావరణాన్ని కల్పించటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం మహిళా సంఘాల నాయకురాలు, మున్సిపాలిటీలో సేవలు అందిస్తున్న సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, నూతనంగా ఎన్నికైన మహిళ కౌన్సిలర్లను మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ లతో కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ డిఇ వెంకన్న,సిడిపిఓ రేఖల మమత,ఆర్ ఐ ఓ జ్ఞానేశ్వరి, టీ ఎం సి బక్కయ్య,కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగా సుధాకు ఉమెన్స్ డే సందర్భంగా ఘన సన్మానం

– సందుల గంగారాం



**బాన్సువాడ ఆర్సి, మార్చి 08 (ప్రజా జ్యోతి)** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాన్సువాడలోని ఎస్సీ ఉమెన్స్ హాస్టల్ వార్డెన్ గంగా సుధాను ఘనంగా సన్మానించారు. సామాజిక ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సందుల గంగారాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినులు, సిబ్బంది కలిసి వార్డెన్ గంగా సుధాకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సందుల గంగారాం మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం తమ సంస్థ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. మహిళలు కుటుంబం, విద్య, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాల్లో లింగభేదం లేకుండా సమాన హక్కులు పొందుతూ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మహిళా దినోత్సవం సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థినులందరికీ సంస్థ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ గంగా సుధా, హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

– సహా చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ సందర్భంగా మహిళా న్యాయవాదులకు సన్మానం




**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 8** ఆదివారం రోజున కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మహిళా దినోత్సవం సందర్భంగా కామారెడ్డి కోర్టులో పనిచేస్తున్నటు వంటి మహిళా ఏజిపి షబానా బేగం, ఇతర మహిళ న్యాయవాదులను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఏం ఏ సలీం సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మహిళా న్యాయవాది ఎన్ లతా రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు శాలువా, మెమెంటో లతో సన్మానించడం చాలా గర్వంగా ఉందని తెలియజేస్తూ...సహచట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బిబిపేట్ మండల ఆర్టిఐ అధ్యక్షుడు ఎం నాంపల్లినీ మండలంలో చేస్తున్న సహ చట్టం 2005 అవగాహన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఆయనకు కామారెడ్డి జిల్లా సలహాదారులుగా నియమిస్తున్నట్టు రాష్ట్ర డైరెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం నాంపల్లి మాట్లాడుతూ తమపై విశ్వాసంతో ఇచ్చిన పదవికి పూర్తిగా న్యాయం చేస్తారని తెలియజేస్తూ కామారెడ్డి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని ప్రతి మండలంలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి కోర్ట్ ఏజిపి షబానా బేగం మహిళ న్యాయవాదులు ఎన్ లతా రెడ్డి, అనిత, బి లత, సహా చట్ట ప్రతినిధులు ఎం నాంపల్లి,ఆర్ స్వామి గౌడ్, బట్టు శ్రీనివాస్, ఎం సుధాకర్, అన్వర్ గోరీ, డాక్టర్ ఎం వి భాస్కర్,, లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 8** బీబీపేట మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ... శ్రీమతి ఉప్పల సాధ్విక మరియు బీబీపేట గ్రామ గ్రంథాలయ నిర్వాహకురాలు శ్రీమతి వసంతలను పూలదండ మరియు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, కోశాధికారి జరిగిన శ్రీనివాస్, ఉప్పల సాయినాథ్,వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, జోన్ చైర్మన్ నాగభూషణం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదగిరి మరియు వాసవి మహిళలు పబ్బులక్ష్మి, మురికి లావణ్య, ఉప్పల స్రవంతి, ఇల్లందుల లత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామా భివృద్ధికి ప్రజలు సహకరించాలి

– గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి



**దోంగ్లి మండలం మార్చి8(ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా దోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో ప్రగతికి పెద్దపీట వేస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని లింబూర్ గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలోని డంపింగ్ యార్డులో పారిశుద్ధ్య పనులను స్వయంగా పర్యవేక్షించి, మాట్లాడారు. 'ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక–లో భాగంగా గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ శశిధర్,పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు,

## మహిళలకు సన్మానం



**నాగిరెడ్డి పేట్,మార్చి8(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డి పేట మండలంలోని గోలిలింగాల గ్రామంలో ఆదివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామంలోని మహిళా ప్రజాప్రతినిదులకు,గ్రామ స్థాయిమహిళా అధికారులను గ్రామా సర్పంచ్ బుర్రకాయల రోజాబాబు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవికుమార్,పంచాయతీ కార్యదర్శిసంతోష్ ,గ్రామ నాయకులు,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాల కోసం క్లస్టర్ల వారీగా స్పెషల్ డ్రైవ్

– రూ. 1లక్ష 80వేల 328 స్త్రీ నిధి రుణాల రికవరీ

– ఇంచార్జి ఏపీఎం రాంనారాయణ గౌడ్



**నాగిరెడ్డిపేట్, మార్చి8(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం స్త్రీ నిధి రుణాల రికవరీ కోసం క్లస్టర్ల వారీగా స్పెషల్ డ్రైవ్ లో నిర్వహించినట్లు ఇంచార్జి ఏపీఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఐదవ రోజు వివిధ గ్రామాల మహిళా సంఘాలకు నుంచి రూ. 1లక్ష 80వేల 328 రుణాల రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందిస్తుందని,ఆ రుణాలను మహిళా సంఘాల సభ్యులు రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణ సదుపాయం పొందాలని,తక్కువగా బకాయిలు ఉన్న మహిళా సంఘ సభ్యులు అందరూ రుణాలు త్వరగా చెల్లించుకోని, వెంటనే మీకు రుణం మంజూరు అవుతుందని ఇట్టి అవకాశం మహిళా సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆదివారం స్పెషల్ డ్రైవ్ లో మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో రూ .72వేల 400,కన్నారెడ్డి లో రూ. 5,000,వదలపర్తి లో రూ. 10వేలు,ఆత్మకూర్ లో రూ. 48వేలు,తాండూర్ లో రూ. 44 వేలు,918 రూపాయలు రికవరీ చేసినట్లు ఇంచార్జి ఏపీఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు లింకేజి డీపీఎం రాజయ్య ,శ్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ కుమార్,సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి గ్రామంలో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్





**నాగిరెడ్డిపేట్,మార్చి8(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో ఆదివారం సర్పంచ్ గులపల్లి లక్ష్మినారాయణ అధ్యక్షతన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు ఏపీవో సాయిలు తెలిపారు. ఈ సందర్భంగ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా–ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో గ్రామా సభ ఏర్పాటు చేసి 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులపై ఆడిట్ నిర్వహించారు. ప్రజా పాలనా–ప్రగతి ప్రణాళిక భాగంగా మూడవ రోజు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత తడిపొడి,పొడితడి ఏర్పాటు చేయాలని గ్రామస్థులకు గ్రామా సర్పంచ్ సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గులాబీ పువ్వులతో మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నారెడ్డి సర్పంచ్ సాయిలు,పంచాయతీ కార్యదర్శి రమేష్,టెక్నికల్ అసిస్టెంట్ సంగీత ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ సోషల్ ఆడిటర్ మనిషిత,నికిత పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ముందుకు వచ్చిన సాధన సంస్థ




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 8** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బాల్యవివాహాల నిర్మూలన కోసం గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సాధన స్వచ్ఛంద సంస్థ జస్ట్ ఫర్ రైట్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వందరోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు చేపట్టారు. గ్రామంలోని ప్రజలకు బాల్యవిహాల దూ పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు విద్య ఆరోగ్యము భవిష్యత్తుపై బాల్యవివాహాలు కలిగించే ప్రభావాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధి వినేష్ కుమార్ నిరీక్షణ అంగన్వాడి టీచర్ శారద. ఆశ వర్కర్ జ్యోతి. వార్డ్ మెంబర్ బుజ్జి అంగన్వాడి ఆయమ్మ వాడు మెంబర్లు పాల్గొన్నారు

## మహిళల శక్తి సమాజానికి ఆదర్శం

– ఉమెన్స్ డే శుభాకాంక్షలు: డాక్టర్ విజయభాస్కర్





**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 8 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కాసుల విజయ బాలరాజ్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ గంగా సుధాలకు ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ విజయభాస్కర్ సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని డాక్టర్ విజయ భాస్కర్ పేర్కొన్నారు. కుటుంబాన్ని సమర్థంగా నిర్వహిస్తూ, సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుకు సాగుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్య, వైద్యం, రాజకీయాలు, క్రీడలు, ఉద్యోగాలు వంటి ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలకు సాధికారతకు మరింత ప్రోత్సాహం అందించాలని, వారి హక్కులను కాపాడుతూ సమాన అవకాశాలు కల్పించాలని పలువురు కోరారు. మహిళలు ధైర్యం, సహనం, కష్టపడే తత్వంతో సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నివర్గాల మహిళలకు డాక్టర్ విజయ భాస్కర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## న్యావనందిలో నర్మద లింగేశ్వర నవ విగ్రహాల ప్రతిష్ఠాపన

**నిజామాబాద్ రూరల్: మార్చి, 8 (ప్రజా జ్యోతి):** సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో ఆదివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలోని పోతులూరి









వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నర్మద లింగేశ్వర నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా, పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, శ్రీరామ్, నరేందర్, గణపురం రాజా, గంగాధర్ తదితర ప్రముఖులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సభ్యరాలకు సన్మానం




**నాగిరెడ్డి పేట్, మార్చి 8 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట కేంద్రంలోని మండల సమాఖ్య ఆధ్వర్యంలో మండల సమాఖ్య సభ్యరాలను ఆదివారం డీపీఎం రాజయ్య మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలోని రుణ బకాయిలు లేకుండా వసూలు చేయాలనీ,కమిటీలతో పనిచేసి రుణబకాయిలు వసూలు కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ కుమార్,ఏపిఎం రామనారాయణ గౌడ్,సీసీలు దత్తు,రమేష్,నారాయణ,రవి,శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ అమల,అకౌంటెంట్ రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు అమలులో కేంద్రం నిర్లక్ష్యం

– మహిళలు ఐక్యంగా పోరాడితేనే హక్కుల సాధ్యం: సత్తేవ్వ





**నిజామాబాద్ రూరల్: మార్చి, 8 (ప్రజా జ్యోతి)** మహిళా బిల్లు అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు వి. సత్తేవ్వ విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం సిరికొండ మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు నిజామాబాద్ రూరల్––కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పి ఓ డబ్ల్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆర్. పుష్పలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి. సత్తేవ్వ మాట్లాడుతూ, సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతూనే ఉందని, మహిళలు అనేక రంగాల్లో వివక్షకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా చూస్తూ సమాన అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. మహిళలపై హింస, వివక్ష పెరుగుతున్న నేపథ్యంలో మహిళా హక్కుల కోసం బలమైన ఉద్యమాలు అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రగతిశీల మహిళా సంఘ్రకుం పిఓడబ్ల్యూ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి. రమ మాట్లాడుతూ, మహిళలు ఐక్యంగా పోరాడితేనే తమ హక్కులను సాధించగలరని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తూ మహిళల ఉపాధిని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళలు సంఘటితం అయితేనే తమ మనుగడ, హక్కులు కాపాడుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ డబ్ల్యు డివిజన్, మండల నాయకులు జి. పద్మ, ఎ. సునీత, ఎస్. లతిక, ఎ. సావిత్రి, బి. విజయ, జె. అరుణ, జి. ప్రవీణ, ఎన్. లత, బి. మణిస, బి. సరిత, టీ. రాణి, పి. జయంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




మిరుదొడ్డి, మార్చి 8, (ప్రజా జ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ గ్రామంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రగతిని సాధించిన మహిళలను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సృష్టికి మూలం మహిళలేనని, బిడ్డకు జన్మనివ్వడం అనే మహత్తర బాధ్యతను మహిళలే నిర్వహిస్తారని తెలిపారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు, సేవా రంగాల్లో ముందంజలో ఉండడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఎం. బాలయ్య, కనకరాజు, డా. పెద్దిరాజు, వేముల భూపాల్, మహేందర్, బాలరాజు, రాజేందర్, రమేష్, శ్రీను, వీర్రాజు, నర్సింలు, సర్పంచ్ అమర్, ఉపసర్పంచ్ భాస్కర్, సెక్రటరీ రవి, ప్రశాంత్, వివేక్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, మల్టీపర్పస్ వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



సిద్దిపేట రూరల్, మార్చి 08, (ప్రజా జ్యోతి) :మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేటలో పారిశుద్ధ్య మహిళా సిబ్బందిని సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు వంటి ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తున్నామని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి మధు, గయాజుద్దీన్, హర్ష, హుస్సేన్, అజ్మత్, విజయ, దానియల్, మున్నా, సంతోష్, ముదసిర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కృషి సమాజానికి ఎంతో విలువైనది



సిద్దిపేట, మార్చి 08, (ప్రజాజ్యోతి):మహిళల కృషి సమాజానికి ఎంతో విలువైనదని సిద్దిపేట 20వ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ రియాజుద్దీన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట 20వ వార్డులో కౌన్సిలర్ మొహమ్మద్ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన మహిళలను సత్కరించి వారి సేవలను గుర్తిస్తూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మొహమ్మద్ రియాజుద్దీన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. మహిళా సాధికారత సాధించాలంటే వారికి సమాన అవకాశాలు, గౌరవం, నాణ్యమైన విద్య మరియు భద్రత కల్పించడం ఎంతో అవసరమన్నారు. కుటుంబం నుంచి సమాజం వరకు మహిళలు పోషిస్తున్న పాత్రను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారని కొనియాడారు. మహిళల కృషి సమాజానికి ఎంతో విలువైనదని పేర్కొంటూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ మహిళా పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల ఆర్పీలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై.. 'మృత్యు' మలుపు!

- 'రంబుల్ స్ట్రిప్స్' వేయాలని ప్రయాణికులు డిమాండ్




నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రహదారిపై ఉన్న ఆ మలుపు.. మృత్యువుకు ఆహ్వానం పలుకుతోంది. జాతీయ రహదారి 765డి పై చిన్న చింతకుంట గ్రామ జంక్షన్ వద్ద పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఊరి లోపలికి వెళ్లే ప్రధాన రహదారి, జాతీయ రహదారి కలిసే చోట ఎటువంటి వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం శాపంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో వాహనాలు వేగంగా దూసుకుపోతుంటాయి. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. సాధారణంగా ఇలాంటి జంక్షన్ల వద్ద 'రంబుల్ స్ట్రిప్స్' వేయడం ద్వారా వాహనాల వేగాన్ని తగ్గించవచ్చు. కానీ ఇక్కడ కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. "అధికారులు ప్రాణనష్టం జరిగే వరకు వేచి చూస్తారా?" అని స్థానికులు నిలదీస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని చిన్న చింతకుంట గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## మట్టితో బంధం.. ఆరోగ్యానికి మార్గం..



సిద్దిపేట, మార్చి 8, (ప్రజాజ్యోతి): వ్యాసమహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సిద్దిపేట కోమటి చెరువు సమీపంలోని ఓపెన్ ఆడిటోరియంలో సామూహిక ఆయుర్వేద మట్టి స్నాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది ఆరోగ్యాభిలాషులు పాల్గొన్నారు. గోమూత్రం, పాలు, నెయ్యి, తులసి, పసుపు, వేప, నిమ్మ తదితర 25 రకాల మూలికలను చెరువు మట్టితో కలిపి ప్రత్యేక మిశ్రమం తయారు చేసి, పాల్గొన్నవారు ఒంటికి పూసుకొని సూర్య యోగ సాధన చేశారు. అనంతరం సూర్యరశ్మిలో మట్టి ఆరిన తర్వాత నీటితో స్నానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు తోట సతీష్, ఎన్ఐ మల్లేశం, వ్యాసమహర్షి యోగ సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్, సీనియర్ పాత్రికేయుడు కె.అంజయ్య తదితరులు మాట్లాడుతూ మట్టి స్నానం వల్ల చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అధిక బరువు, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ప్రకృతికి దగ్గరగా ఉండే ఈ పద్ధతి శరీరానికి చల్లదనం కలిగించి రక్తప్రసరణను మెరుగుపరుస్తుందని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సొసైటీ చీఫ్ పాటర్న్ అయితా అంజయ్య, సభ్యులు రాజకుమార్, సురేష్, ఆనంద్, వీరేశం, సంపత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలో మహిళ పాత్ర ఎంతో కీలకం

- జిల్లా కలెక్టర్ హైమావతి






సిద్దిపేట, మార్చి 7, (ప్రజాజ్యోతి): కుటుంబంలో మహిళ పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ హైమావతి,మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరు మంజుల రాజనర్సు లు అన్నారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో కోమటి చెరువు వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హైమావతి, మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరు మంజుల రాజనర్సు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళలకు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తల్లిదండ్రులను గౌరవించడం, పెద్దలను ఆదరించడం ప్రతి మహిళ బాధ్యతగా భావించాలని సూచించారు. సమాజంలో వృద్ధాశ్రమాల సంఖ్య తగ్గేలా కుటుంబ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. మహిళలు ఎప్పుడూ ఆనందంగా, సుఖ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంబిటస్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్, కౌన్సిలర్లు బింగి బాల్ లక్ష్మి, బందారం శ్రీలత, అంబిటస్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యములో వనితకు వందనం




సిద్దిపేట రూరల్, మార్చి 08, (ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్ ఇందిరమ్మ కాలనీ ఆధ్వర్యంలో మహిళా టీచర్లు, డాక్టర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంకాల శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సూచనల మేరకు వనితకు వందనం కార్యక్రమంలో భాగంగా మహిళలను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కుటుంబ బాధ్యతతో పాటు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ఉపాధ్యాయుల సేవలు ఎంతో గొప్పవన్నారు. రోగులను ఆదరిస్తూ సేవలందించే డాక్టర్లు సమాజానికి అమూల్యమైన సేవ చేస్తున్నారని తెలిపారు.వాసవి క్లబ్ ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడు,సభ్యులు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు చింత శ్రీనివాస్, అధ్యక్షుడు కొత్తూరు బాలరాజ్, కార్యదర్శి కూరా శివకుమార్, కోశాధికారి కాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో దట్టమైన పొగమంచు



కొండపాక: మార్చి 8 (ప్రజా జ్యోతి ):-వేసవికాలం ప్రారంభమై ఎండలు పెరుగుతున్న సమయంలో మండలంలోని పలు ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకుంటోంది. దీంతో రహదారులపై వెళ్లే బాటసారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాల ముప్పు కూడా ఉందని స్థానికులు చెబుతున్నారు. పొలాలకు వెళ్లే రైతులు కూడా పొగమంచు కారణంగా పనులు ఆలస్యంగా ప్రారంభించాల్సి వస్తోందని తెలిపారు.

## హైమ్యాక్స్ లైట్ల పునర్నిర్మాణం



కొండపాక మార్చి 8 (ప్రజా జ్యోతి ):- కుక్కునూరు పల్లె మండలంలోని తిప్పారం గ్రామంలో గ్రామ చౌరస్తా వద్ద చాలా సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న హైమ్యాక్స్ లైట్లను ఈరోజు సర్పంచ్ ఆకుల భద్రప్ప ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు. గ్రామ ప్రజల కోరిక మేరకు లైట్లు పునరుద్ధరించడంతో రాత్రి సమయంలో వెలుతురు సౌకర్యం మెరుగుపడింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమం



రాయికోడ్ మార్చి 08 (ప్రజా జ్యోతి) మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో మూడవ విడత వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీల వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి, గ్రామపంచాయతీ బాధ్యతలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. వార్డ్ సభ్యులు తమ గ్రామాల అభివృద్ధికి చురుకుగా పనిచేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాల్లో వెలుగు నింపేదే విద్య

- విద్యార్థి కళ వెలికి తీయడమే ఈ తక్షిల 4వ వార్షికోత్సవం గొప్పతనం - కరస్పాండెంట్ శరత్ కుమార్








నారాయణఖేడ్ మార్చి 8 (ప్రజా జ్యోతి ) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జూజాల్పూర్ గ్రామ సమీపంలో ని ఈ తక్షిల విద్యాలయం 4వ వార్షికోత్సవానికి నేడే జరుపుకోవడానికి ఈ తక్షిల విద్యాలయ ప్రాంగణం సర్వం సిద్ధమైందని ఆదివారం ఈ తక్షిల విద్యాలయం కరస్పాండెంట్ శరత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ..... విద్యార్థి తల్లిదండ్రుల కలలు సహకారం చేయడానికి, విద్యార్థి జీవితాల్లో వెలుగు నింపేదే విద్య అని, విద్యార్థి కళ వెలికి తీయడమే ఈ తక్షిల 4వ వార్షికోత్సవం గొప్పతనం అని కరస్పాండెంట్ శరత్ కుమార్ తెలిపారు. జ్ఞానం ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసానికి చదువుతోనే సాధ్యమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మహోన్నతమైన వృత్తిలో చేరేదానికి మా ఉపాధ్యాయ బృందం టెక్నాలజీ తో కూడిన విద్యను విద్యార్థులకు అందించడానికి అంకితభావంతో శ్రమిస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు సమాజంలో జరుగుతున్న టువంటి మంచి, చెడులను వివరించడమే కాకుండా విద్యార్థులకు తల్లిదండ్రులు కలలుకన్న లక్ష్యం వైపు మళ్లించడమే ఉపాధ్యాయుల లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగించేది విద్యనేనని, విద్యాతోనే తరగని సంపద వస్తుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఒక శిల్పిలా పని పనిచేస్తామని తెలిపారు. విద్యార్థులని పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో ఎదిగే విధంగా కృషి చేస్తామన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, సమాజంలో ఎలా ఎదగాలి అన్న అంశంపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు మెళకువలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తిని లాభార్జన కోసం కాకుండా విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడానికే అంకితంచేసే విధంగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు ఉత్తమమైన బోధన అందించే సమాజంలో నిజమైన మార్పు జరుగుతుందన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలు మాత్రమే కాకుండా విలువలు, నైతికత, సమాజసేవ బాధ్యతను నేర్పించడంలోనూ ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యం అన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పితే మన సమాజం గొప్ప మార్పును చూస్తుందన్నారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో అత్యంత కీలకం అని నేనెప్పుడూ ఆ వదాన్ని మర్చిపోమన్నారు. విద్యార్థులు గెలుపు, ఓటములలో సమానంగా నిలబడాలో నేర్పుతామన్నారు. పాఠాలు పుస్తకాల పరిధిని మాత్రమే కాకుండా జీవిత పాఠాలు విద్యార్థులకు నేర్పుతున్నామన్నారు. విద్యలో మాత్రమే కాకుండా, వ్యక్తిత్వంలోనూ మార్పు తీసుకురావడమే నిజమైన లక్ష్యం, సంకల్పం పెట్టుకున్నామన్నారు. విద్యార్థులు ఎదుగుదలకు చదివే భవిష్యత్తు అనితెలిపారు. పిల్లల ప్రతిభను అర్థం చేసుకొని, వారి ఆసక్తులను ప్రోత్సహించ టకు, విద్యార్థులు విజయశీ సాధించుటకోసం జీవితంలో వయోగపడుతుందన్నారు. విద్యా వ్యవస్థ లోతైన అభ్యాసాన్ని, సృజనాత్మకతను, దృఢమైన విలువలను గుర్తి శిక్షణ ఇస్తామన్నారు. పిల్లల మీద నిజమైన శ్రద్ధ చూపించి, వారి వ్యక్తిత్వాన్ని మంచి మార్గంలో నడిపిస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఒక శిల్పిలా పని చేస్తామన్నారు. పిల్లలు చదువుల్లో మాత్రమే కాకుండా, నైతికతలోనూ ముందంజలో ఉండేలా చూస్తామన్నారు. జ్ఞానం ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం ప్రతి విద్యార్థిలో ఉండేలా చేయడమే నిజమైన తమ లక్ష్యం అన్నారు. పిల్లలకు పాఠాలు మాత్రమే కాదు, పాఠాల పైన ఆసక్తి పెంచడం మావంతు అన్నారు. పిల్లలను స్ఫూర్తి నింపే వ్యక్తిగా ఉంటామన్నారు. వారిలో భవిష్యత్తు ఆశలు నింపుతామన్నారు. 4వ వార్షికోత్సవంలో విద్యార్థుల జానపద కళనృత్యలు, పాటలు, యాక్టింగ్,విద్యాలయంలో ఫోటో గ్యాలరీలు, విద్యార్థులు ప్రదర్శించిన, నృత్యల ఫోటో కటౌట్స్, జిల్లా, రాష్ట్ర అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభకు అవార్డు వచ్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, అవార్డులు అందుకున్న కటౌట్లు విద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. తీరొక్క రంగులతో జెండాలతో ముస్తాబయింది. పాఠశాల ప్రధాన రహదారికి ఇటు, అటు చెట్లకు రంగురంగుల లైట్లతో మెక కన్న మంటోళీచి.సాయంత్రం 5గంటలకు వార్షికోత్సవంవార్షికోత్సవం ప్రారంభమవుతుంది.ఈ కార్యక్రమానికి ఈ తక్షిల ప్రిన్సిపాల్ అవిక, కరస్పాండెంట్ శరత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సుమ, ఉపాధ్యాయులు పిటీ శ్రీనాథ్, అంజని తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థి తల్లి దండ్రులు గౌరవ అతిథులు పాల్గొంటారు.

## లో వోల్టేజ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు:- సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య

కుల్కచర్ల మండలం మార్చ్ 8( ప్రజా జ్యోతి)
కుల్కచర్ల మండల కేంద్రంలో కిందిగేరి లో ఉన్నటువంటి లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కొరకు విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిం



చడం జరుగుతుంది.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ప్రజల అవసరాల రీత్యా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం కలిసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములం అవుదామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ వార్డు సభ్యుల ప్రతినిధులు గాదె మహిపాల్ ముదిరాజ్ నీరటి కర్ణయ్య నారాయణ పరమేష్ యాదయ్య పాల్గొన్నారు..

## ఈనెల 14 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు

–భయం వీడి పరీక్షలకు సిద్ధమవ్వాలి –పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి

తాండూరు మార్చ్ 8 ప్రజా జ్యోతి :–
ఈనెల 14 నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు తాండూరు




మండలం జిన్గుర్తి గేట్ సమీపంలోని అయినెల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన 102 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రోజు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025– 2026 విద్యా సంవత్సరంలో జరుగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న 102 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే 10వ తరగతి పరీక్షలకు వెళ్లే సమయంలో విద్యార్థులు భయం వీడి ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు.

## గ్రామ అభివృద్ధియే ప్రథమ లక్ష్యం

### సర్పంచ్ నాగరాజ్ యాదవ్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 08 :
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో 8 వ వార్డులో గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నిధులతో అండర్ డ్రైనేజీ పనిని ప్రారంభించడం జరిగింది.గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అంచలంచెలుగా గ్రామాన్ని



అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడ్డి మనీషా నవీన్,వార్డు సభ్యులు అనురాధ,కళావతి, మల్లయ్య,చందు,విజయ్ కుమార్,నర్సింలు, కుమార్,గ్రామ పెద్దలు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్యాస్ సిలిండర్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించాలి

సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. వెంకటయ్య డిమాండ్

పరిగి, మార్చి 8 (ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ ప్రజలపై సుమారు 60 వేల కోట్ల రూపాయల అదనపు భారాన్ని మోపడం అన్యాయమని, ఈ నిర్ణయాన్ని



వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. వెంకటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పరిగి బస్టాండ్ ముందు గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధరల పెంపుతో సాధారణ ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్యాస్ సిలిండర్ ధరల పెంపును ఉపసంహరించుకొని ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి మరింత తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284 డివిజన్ గణేష్ నగర్ కాలనీ వాసులు బోలె సుబ్బారావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నరు చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక



★స్థానిక మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్ ఆధ్వర్యంలో ★కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే సుబ్బారావు స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/– ల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/– (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సీఎంర్ఫ్ – లోక్ మంజూరి పత్రాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపురం కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహాదేవపురం కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇంటి రిజిస్ట్రేషన్ మరియు నూతన ఇంటి నిర్మాణం అనుమతులు మరియు వారి స్థలాలను ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చడం వంటి సమస్యల క్రమబద్ధీకరణ గురించి వారి సమస్యలను స్థానిక మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ



నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వారు కాలనీవాసులతో మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు దృష్టికి మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి,కాలనీవాసులు ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, జంగారెడ్డి మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు..

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి వారదులు

కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి )
జగద్గిరిగుట్ట లోని షిర్డీ హిల్స్–ఎ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ కే.పీ. వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం



అందజేసి తమను పరిచయం చేసుకున్నారు. కాలనీ అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ తరఫున ఎమ్మెల్యే పలు వినతులు తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, కాలనీ అభివృద్ధి కోసం కాలనీ వాసుల సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సాయి, సభ్యులు – విజయ్ రావు, గణపతి, సుందర్ రాజ్, ప్రకాష్ రాజ్,శరణప్ప, స్టాలిన్, శశి భూషణ్, రవి, తిరుమల రెడ్డి, లక్ష్మారెడ్డి, తారా సింగ్, రూకేష్, మధు, స్థానిక నాయకుడు బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రౌండ్‌లో క్రీడా వసతులు కూల్చివేతకు ముందు కొత్త భవనం నిర్మించాలి

బోయినపల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి):
ఏలివేటెడ్ కారిడార్ రోడ్డు విస్తరణలో భాగంగా బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో ఉన్న రెజ్లింగ్, జిమ్, కంప్యూటర్ గదులను కూల్చివేయనున్న నేపథ్యంలో క్రీడాకారులకు గతంలో ఉన్న వసతులు కనుమరుగయ్యే అవకాశం ఉందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు.1997లో అప్పటి డీఈఓ దయాలన్, సీఈఓ చీమ సహకారంతో స్వంత నిధులు, దాతల సహకారంతో బోయినపల్లి ప్లే గ్రౌండ్‌ను అభివృద్ధి చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ మైదానంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భవనాల కూల్చివేత



విషయాన్ని సీఈఓ, డీఈఓ దృష్టికి తీసుకెళ్లడంతో కొత్త భవనాల నిర్మాణం కోసం హెచ్ఎండిఎ అధికారులకు సూచించినట్లు చెప్పారు. కొత్త భవనం నిర్మాణం పూర్తయ్యిన తర్వాతే కూల్చివేతలు చేపట్టాలని జంపన ప్రతాప్ కోరారు.
నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీగణేష్, సీఈఓ అరవింద్, డీఈఓ దినేష్ రెడ్డి సహకారం అందిస్తున్నారని వారికి జంపన ప్రతాప్ కృతజ్ఞతలు తెలిపారు.స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధి జగదీష్ మాట్లాడుతూ క్రీడాకారులకు వసతులు కల్పించేందుకు జంపన ప్రతాప్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వెయిట్ లిఫ్టింగ్ కోచ్ జైరాజ్, సత్యనారాయణ, జగదీష్, రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, బండి శ్రీనివాస్, యాదగిరి, కరణ్ సింగ్, సురేష్, వాసు గౌడ్, శశి, చోటు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జంపన్ ప్రతాప్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం

బోయినపల్లి, మార్చి 08 (ప్రజా జ్యోతి):
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం న్యూ బోయినపల్లి బాపూజీనగర్, నేషనల్ యూనియన్ హట్స్ బస్తీ, చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ బస్తీలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి







మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో సమర్థవంతంగా రాణిస్తూ కుటుంబం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోమతి, చంద్రకళ, లక్ష్మి, రాజమణి, పద్మ, వరద రాణి, సుజిత, లలిత భారతి, సాధన, అనురాధ, ప్రతాప్, డి.ఎం. అశోక్ కుమార్, వర ప్రసాద్, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ గిఫ్టుల పంపిణీ కార్యక్రమం విజయవంతం

బోయిన్‌పల్లి, మార్చి 08. (ప్రజా జ్యోతి):
తెలంగాణ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ద్వారా అందించిన రంజాన్ గిఫ్టుల పంపిణీ కార్యక్రమాన్ని మహాత్మా నగర్,



బోయిన్‌పల్లి లోని మస్జిద్–ఏ–మొహమ్మది కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి, లబ్ధిదారులకు రంజాన్ గిఫ్టులను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రత్యేక కృషి చేసిన మిర్జా రహ్మాన్ బేగ్, ఎం.ఏ. ఖదీర్, డా. వహీదుద్దీన్, మహమ్మద్ అస్లం పాషా, రౌఫ్ ఖాన్, షేక్ ఫరూఖ్ లకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.రంజాన్ మాసంలో పేద మరియు అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

–ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

–మహిళలకు వైద్యంతో పాటు ఉచిత మందులు పంపిణీ చేశాం

–బసవ హాస్పిటల్ వైద్యురాలు అనూష

తాండూరు మార్చ్ 8 ప్రజా జ్యోతి:–
తాండూర్ పట్టణంలోని బసవ హాస్పిటల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని బసవ హాస్పిటల్ వైద్యురాలు అనూష వివరించారు. ఆదివారం రోజు బసవ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య





శిబిరానికి తాండూర్ పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన మహిళలు, ఉద్యోగులు భారీగా తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ మహిళలకు వ్యక్తిగత ఆరోగ్య పరీక్షలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశామన్నారు. ప్రతి ఏటా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక పండగల జరుపుకోవాలన్నదే తన లక్ష్యమన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉద్యోగులుగా, వ్యాపారస్తులుగా వైద్య వృత్తిలో అనేక రంగాలలో రాణిస్తున్నారని చెప్పారు. పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలన్నదే తన ముందున్న లక్ష్యం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు తాండూర్ ఎమ్మెల్యే పర్యటన

–రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణి

తాండూరు మార్చ్ 8 ప్రజా జ్యోతి :–
నేడు తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పర్యటించినట్లు క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రోజు ఉదయం 10 గంటల 30 నిముషాలకు తాండూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగే కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొంటారు. అదేవిదంగా మధ్యాహ్నం 1గంటలకు తాండూరు మండలం



అంతారం రైతు వేదికలో తాండూర్ నియోజకవర్గంలోని పలువురు రైతులకు రాయితీ ద్వారా (స్ప్రింక్లర్) పరికరాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో పెద్దేముల్, కోట్ పల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమానికి ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, వార్డ్ ఇంచార్జులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అభిమానులు, అధికారులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, సోషల్ మీడియా, మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలని కోరారు.

## యువతలో మార్పు రావాలి: దరువు అంజన్న

తునికి నల్ల పోచమ్మ జాతరలో మోగిన ప్రభాతబేరి

కుత్బుల్లాపూర్ మార్చ్ 8(ప్రజా జ్యోతి ):
రోజురోజుకు సమాజంలో ఇచ్చిన తన సంఘటనలు ఎక్కువవుతున్నాయని వాటిని రూపుమాపాలంటే యువతలో మార్పు తీసుకురావాలని దానికి అందరూ బాధ్యత వహించాలని తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు అంజన్న అన్నారు.తెలంగాణ ప్రభుత్వం టూరిజం మరియు భాషా సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన




ప్రభాతభేరి కార్యక్రమం సామాజిక రుగ్మతలను రూపుమాపాలన సదుద్దేశంతో చేపట్టిన కార్యక్రమం నేడు మెదక్ జిల్లా తునికి జాతరలో సాంస్కృతిక ప్రదర్శన ద్వారా తెలియజేయడం జరిగింది, గంజాయి వాడవద్దని మద్యానికి బానిస కావద్దని బెట్టింగ్ యాప్ లలో పడొద్దని, హంగు ఆర్భాటాలకు పోయి అప్పుల పాలు కావద్దని స్త్రీలను గౌరవించాలని రకరకాల సామాజిక స్పృహ కలిగినటువంటి పాటలు నాటికలు డాన్స్ల ద్వారా కళాకారులు తెలియజేయడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గ మాట్లాడుతూ ఇంతటి చక్కని కార్యక్రమానికి తోడ్పాటు అందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది . జాతరలో ప్రభాతభేరి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆలోచింపజేశాయి

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మహిళా మూర్తులకు సన్మానం

వేములవాడ,మార్చ్,8:ప్రజాజ్యోతి.
ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం గొప్ప దేశంగా మహిళామూర్తులను గౌరవిస్తూ భారతమాత గోమాత గంగా మాత అని మహిళలకు ఉన్న గౌరవం గుర్తుచేసే విధంగా సనాతన ధర్మంలో మహిళలు గౌరవించడం



ఆనావాయితీ అన్నారు పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మహిళా మూర్తులు లేనిదే ఈ ప్రపంచం లేదు భూమాత కు ఉన్న సహనంతో ఇంటిని ఎల్లదీసే బాధ్యత తో ఉన్న మహిళలను ఈ ఒక్కరోజే కాకుండా మహిళను తల్లిగా చెలిగా భార్యగా మనకు సేవలందించే సహనం కలిగిన మహిళలను ప్రతిరోజు గౌరవించుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మామిండ్ల అమర్య లక్ష్మీరాజం చిన్న ముత్యం వంగళ శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు సంటి అంజిబాబు రేగుల మల్లికార్జున్ డాక్టర్ వెంకన్న బిల్ల కృష్ణ శంకర్ జవాజి శేఖర్ సగ్గు రాహుల్ బుర్ర మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ బాధ్యతల స్వీకరణ

సుల్తానాబాద్ మార్చి 8 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా బిరుదు రాధాకృష్ణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్య



అతిథిగా హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ నూగిళ్ల మల్లయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

వేములవాడ,మార్చ్,8:ప్రజాజ్యోతి.
వేములవాడ,పట్టణంలోఆదివారం రోజున మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు మరియు మహిళా ఉద్యోగులను సన్మానించారు. అలాగే మహిళల కోసం ముగ్గుల పోటీలు, ఆటల పోటీల తోపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను, నిర్వహించిన ఆటల పోటీలను ఆయన వీక్షించి పాల్గొన్న మహిళలను అభినందించారు ఈ కార్యక్రమంలో వరంగల మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ సయ్యద్ మసూద్ , మహిళా కౌన్సిలర్లు, కౌన్సిలర్లు, మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాల మహిళలు మరియు పలువురు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాల్పపూర్ గ్రామంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు

వీణవంక:మార్చ్ 8 ( ప్రజాజ్యోతి )
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వీణవంక మండలం వాల్పపూర్ గ్రామంలో మహిళలు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామాని విజేందర్ పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి.ఏ ఎస్ రాధిక, మల్లీశ్వరి, అంగన్వాడి టీచర్ వాణిశ్రీ, ఏఎన్ఎమ్ పవిత్ర, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు ఎ. శ్రావ్య, ఎం. తిరుమల, బి. విజయ, ఈ. మమతతో పాటు మహిళలు హాజరై కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

## తప్పుడు ప్రచారాలను ఖండించిన ఫార్వర్డ్ బ్లాక్ కేంద్ర కమిటీ

### తెలంగాణ కన్వీనర్‌గా అంబటి జోజి రెడ్డి కొనసాగుతారు
### ఏ ఐ ఎఫ్ బి జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్

హైదరాబాద్, మార్చి 8( ప్రజాజ్యోతి )
ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా కామ్రేడ్ అంబటి జోజి రెడ్డి కొనసాగుతారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ స్పష్టం చేశారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకత్వంపై ప్రచారం చేస్తున్న తప్పుడు, ఆధారరహిత వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో దేవరాజన్ మాట్లాడుతూ, కామ్రేడ్ బండ సురేందర్ రెడ్డి అకాల మరణం అనంతరం 2025 డిసెంబర్ 4న హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశంలో కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సమక్షంలో అంబటి జోజి రెడ్డిని రాష్ట్ర కన్వీనర్‌గా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఈ నిర్ణయాన్ని 2026 జనవరి 10న కోల్‌కతాలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో అధికారికంగా ఆమోదించినట్లు



E-mail: forwardbloc@forwardbloc.org
Website : www.forwardbloc.org
ऑल इण्डिया फॉरवर्ड ब्लॉक

PRESS RELEASE
08th March 2026, New Delhi
(G. Devarajan, General Secretary of the All India Forward Bloc, has issued the following Statement.)

**False Claims Rejected:**
**Ambati Joji Reddy Will Continue as AIFB Telangana Convener**

The Central Committee of the All India Forward Bloc strongly condemns the circulation of false, baseless and misleading reports regarding the leadership of the Party's Telangana State Committee.

It is hereby clarified that Com. Ambati Joji Reddy will continue as the Convener of the All India Forward Bloc, Telangana State Committee. Any reports or claims suggesting otherwise are completely false, fabricated and politically motivated, and are being deliberately spread to create confusion among party cadres and sympathisers.

Following the unfortunate demise of Com. Banda Surendra Reddy, an extended meeting of the Telangana State Committee was convened at Hyderabad on 4 December 2025 in the presence of the General Secretary of the Central Committee, wherein Com. Ambati Joji Reddy was elected as the Convener of the Telangana State Committee. This decision was subsequently ratified by the Central Committee of the Party at its meeting held in Kolkata on 10 January 2026.

Accordingly, Com. Ambati Joji Reddy will continue to function as the State Convener until the next State Conference of the Party, where a new State Committee will be democratically elected in accordance with the Party Constitution.

The Central Committee has taken serious note of the unauthorised and illegal activities of Com. Javed Latif and Com. Konda Dayanad, who have reportedly been organising unauthorised meetings and attempting to create factionalism and groupism within the Party in clear violation of organisational discipline.

In this regard, show-cause notices have been issued to both individuals, seeking an explanation for their conduct, which amounts to gross indiscipline and anti-party activity.

The Central Committee warns all members that any attempt to undermine the collective decisions of the Party, create parallel structures, or indulge in activities that weaken the unity of the organisation will invite strict disciplinary action as per the Constitution of the Party.

The All India Forward Bloc has a proud legacy of organisational discipline and ideological commitment based on the political philosophy of Netaji Subhas Chandra Bose (Subhasism). No individual or group will be permitted to damage the unity, integrity and reputation of the Party for narrow personal interests.

All Party members, leaders and sympathisers in Telangana are therefore directed to disregard the false propaganda being circulated and to extend full cooperation to Com. Ambati Joji Reddy in strengthening the organisation and advancing the Party's political work in the State.

పేర్కొన్నారు.
రాష్ట్ర మహాసభలు జరిగే వరకు, కొత్త రాష్ట్ర కమిటీ ఎన్నికయ్యే దాకా పార్టీ రాజ్యాంగం ప్రకారం అంబటి జోజి రెడ్డి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా కొనసాగుతారని స్పష్టం చేశారు. దీనికి విరుద్ధంగా వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమని, రాజకీయ ఉద్దేశ్యాలతో ప్రచారం చేస్తున్నవని అన్నారు.
ఇదిలా ఉండగా కామ్రేడ్ జావేద్ లతీఫ్, కామ్రేడ్ కొండ దయానంద్ అనధికారిక సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నట్లు కేంద్ర కమిటీ గమనించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో వారి ప్రవర్తనపై వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు.పార్టీ సమిష్టి నిర్ణయాలను ధిక్కరించడం, సమాంతర నిర్మాణాలు సృష్టించడం లేదా పార్టీ ఐక్యతను బలహీనపరిచే చర్యలు చేస్తే పార్టీ రాజ్యాంగం ప్రకారం కఠిన చర్యలు తప్పవని కేంద్ర కమిటీ హెచ్చరించింది.

## హెచ్‌సీఏలో పైరవీలు, డబ్బులతో సెలెక్షన్ దుర్వ్యవస్థకు చరమగీతం పాడాలి

### కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, మార్చి 8 (ప్రజాజ్యోతి )
రాష్ట్రంలో ప్రతిభ ఆధారంగా క్రీడల్లో రాణించే పరిస్థితి లేకపోవడం బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో పైరవీలు, డబ్బులు తీసుకుని సెలెక్ట్ చేసే దుర్వ్యవస్థ నెలకొ







న్నదని విమర్శించారు. క్రీడాకారుల ప్రతిభను దెబ్బతీసే ఈ సంస్కృతికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు.
కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్" పోటీల ముగింపు కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ సమీపంలోని హోటల్ త్రిదలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా విజేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్వయంగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో సమగ్ర ప్రతిభాభి వృద్ధి కోసం రాబోయే దశాబ్ద కాలానికి కేంద్ర ప్రభుత్వం "ఖేలో ఇండియా మిషన్" ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్రీడాకారుల ప్రతిభనువెలికితీయడంతో పాటు కోచ్‌లు, సహాయక సిబ్బంది వ్యవస్థాగత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్పోర్ట్స్ సైన్స్, టెక్నాలజీ సమీకరణతో పాటు క్రీడా సంస్కృతిని పెంపొందించేందుకు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోటీలు, లీగ్‌లను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్రీడా శిక్షణ, పోటీల కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 1 నుంచి 7 వరకు వారం రోజులపాటు జరిగిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పోటీల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవరాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులకు ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేశారు.క్రీడలు ఆరోగ్య వంతమైన జీవనశైలికి కీలకమని బండి సంజయ్ అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా క్రీడలు మెరుగుపరు స్తాయని చెప్పారు. క్రీడలు క్రమశిక్షణ, బృందస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, వ్యూహరచన నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన వంటి లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరమని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేం దుకు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడా పోటీలు యువతకు మంచి వేదికగా నిలుస్తున్నా యని అన్నారు.
కార్యక్రమంలో కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గుజ్జ శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి, మార్చి 8 (ప్రజాజ్యోతి):
ఇటీవల హైదరాబాదులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్థానికుడు గుండేటి విజయ్ కుటుంబానికి రామకృష్ణ సేవా సమితి ప్రధాన సలహాదారుడు ఆనందం రు.5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నిరుపేదల అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందిస్తున్న రామకృష్ణ సేవా సమితిని విజయ్ కుటుంబ సభ్యులు సంప్రదించారు. ఈ మేరకు స్పందించిన ఆనందం రు. 5,000 విలువగల నిత్యావసర సరుకులను అందజేసి విజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కనకయ్య, ఉపాధ్యక్షుడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## మండేపల్లి గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తంగళ్ళపల్లి మార్చి 8(ప్రజా జ్యోతి)
మండేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సర్పంచ్ గాధగోని సాగర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంపీఓ మీర్జా,అడ్వకేట్ జ్యోతి,సుహాసిని హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాధగోని సాగర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడలని,సమాజపు శ్రమ దోపిడీ ఆర్థిక దోపిడిలకు వ్యతిరేకంగా సమాన పనికి సమాన వేతనం మహిళా సాధికారిక సమానత్వం పొందాలని వారి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. అన్ని రంగాల్లో రాజకీయ సామాజిక ఆర్థిక సమానత్వం పొందాలన్నారు. అనంతరం మహిళలకు శాలువా తో సత్కరించి స్వీట్ పంపిణీ చేశారు. అడ్వకేట్ జ్యోతి మాట్లాడుతూ మహిళా వంటింటి నుండి ప్రపంచం వైపు అడుగులు వేసేందుకు అసమానతలు,అణచి వేతలు వివక్ష గృహ హింస,లైంగిక వేధింపులు,దాడులు లేని సమాజం కోసం మహిళలు ఐక్యంగా ముందుకు సాగాలని తెలిపారు. ఎంపీ ఓ మిర్జా మాట్లాడుతూ గ్రామంలో మహిళలు ఐక్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని,తడి చెత్త,పొడి చెత్త



పైన అవగాహన కల్పించారు. చిన్నచిన్న ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అమరగొండ ప్రభుదాస్,పెద్ది రేవతి,యాస శ్రీవాణి,కొమ్మెట మల్లేశం,అడ్వకేట్ సుహాసిని, సి ఏ విజయ,హరిత,శ్రీనివాస్,అంగన్వాడి ఉపాధ్యాయులు సులోచన,ఆశా కార్యకర్తలు,కార్యదర్శి ముదం ప్రశాంత్,ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య,కరోబార్ లచ్చి రెడ్డి,వివో సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాలమహానాడు నాయకులు

చొప్పదండి, మార్చి 8 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన చిలక ప్రదీప్ కుమార్ ఈనెల 6న రోడ్డు ప్రమాదంలో మరణించడంతో, మృతుని కుటుంబాన్ని మాల మహానాడు నాయకులు ఆదివారం పరామర్శించారు. చాకుంట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదానికి గురై ప్రదీప్ కుమార్ మరణించడం కుటుంబ సభ్యులకు తీరని లోటని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రదీప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శంకర్, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు సంబోధి సునీల్, నియోజకవర్గ ఇన్చార్జ్ కునమల్ల చంద్రయ్య, ఎలుగు ఎల్లయ్య, సంబోజి రాజేష్, కట్టెకోల లక్ష్మణ్, రాజు, మేకల శీను తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

### మహిళా పోలీసులకు ఘన సత్కారం

ఎన్టిపిసి, (ప్రజాజ్యోతి), మార్చి 8:
ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులను ఆదివారం ఘనంగా సత్కరించారు. శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో మహిళా హెడ్ కానిస్టేబుల్ శ్యామలతో పాటు మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత, కె. శైలజ, ఎన్. సరోజన, సుమలతలను



శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసులు కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. మహిళల సేవలను గుర్తిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పట్ల గౌరవ భావన మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్. లచ్చన్న, ఏఎస్సైలు తిరుపతి, బుచ్చి నాయుడు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాము పాల్గొన్నారు. అలాగే సేవా సమితి ప్రతినిధులు కంది సుజాత, మందల రమదేవి, బిల్లా శ్రీదేవి, ఇందారపు సునీత, కట్కూరి శాంతి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయమహిళాదినోత్సవ శుభాకాంక్షలు.*సి.ఐ.వేములవాడ.

వేములవాడ,మార్చ్,8:ప్రజాజ్యోతి.
వేములవాడ,పట్టణంలో,శ్రీ,చైత న్య,స్కూల్,వారు,నిర్వహించిన,2కెరన్,కార్యక్రమంలో,వేములవాడ,మున్సిపల్,చైర్మన్,పుల్కమ్.రాజు,ముఖ్యఅతిధిహాజార్అయినారు.ఈసందర్భముగాచైర్మన్,రాజుమాట్లాడుచు,స్త్రీ,ప్రేమకు,త్యాగానికి,సహనానికి,ప్రతీక,కుటుంబానికి,బలం,సమాజానికి వెలుగు.అమ్మగా,అక్కగా,చెల్లిగా,భార్యగా ఒక,బాధ్యత,గలపౌరురాలిగా,ఎన్నోముఖ్యపా






త్రలను,అద్భుతంగా,నిర్వహిస్తూ,కుటుంబాన్నిసంతోషంగానిలబెట్టేప్రతిమహిళకు,హృదయపూర్వకఅభినందనలుతెలియజేసారు...
పట్టణసర్కిల్ఇన్,స్పెక్టర్,వీరప్రసాద్,మాట్లాడుచు,మహిళామణులుమీజీవితంనిండునూరేళ్ళుఆయురారోగ్యాలతో,సుఖఃసంతోషాలతోఉండాలి.అంతర్జాతీయమహిళాదినోత్సవశుభాకాంక్షలుతెలియజేసారు....
మునిసిపల్,మాజీచైర్మన్,రామతీర్థపు.మాధవిమాట్లాడుచు,తల్లిగామనకు,జన్మనిచ్చిఅక్క,చెల్లిగా,తన,ప్రేమనుపంచే ,భార్యగాతనజీవితాన్ని,ధారపోసిబిడ్డగా,అనురాగాన్ని,పంచుచున్న ,మహిళామా ణులుకు,శుభాకాంక్షలుతెలియజేసారు.
శ్రీచైతన్యస్కూల్,ప్రిన్సిపల్,మాట్లాడుతు,మహిళామణులు,మనజీవితాల్లోవెలుగులు,నింపుతున్నప్రత్యక్ష దైవం స్త్రీ,,లేకపోతే జననం లేదు. స్త్రీ,లేకపోతే గమనం లేదు.
స్త్రీలేకపోతేసృష్టిలోజీవములేదు.స్త్రీ,లేకపోతేఅసలుసృష్టిలేదు.ధైర్యంసంకల్పంస్ఫూర్తికి,ప్రతిరూపంమహిళమహిళాసాధికారతే,మాజపురోగతికిదేశాభివృద్ధికిపునాదిప్రపంచమహిళలందరికీఅంతర్జాతీయమహిళా,దినోత్సవశుభాకాంక్షలుతెలియజేశారు.
ఈకార్యక్రమంలో,కౌన్సిలర్లు,స్కూల్,టీచర్లు,వేములవాడపట్టణప్రముఖమహిళామణులుపాల్గొన్నారు.

## రాచర్ల తిమ్మాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా.....

ఎల్లారెడ్డిపేట మార్చి 8( ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ సాహిరా బేగం స్థానిక సర్పంచ్ అందె సుభాష్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య ఉపసర్పంచ్ దేవేందర్ పాల్గొని గృహప్రవేశం



చేశారు .ఈ సందర్భంగా ఇంద్రమ్మ ఇల్లు లబ్దిదారులు శ్రీపాద భార్గవి మయూరాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## వేములవాడ మున్సిపల్ చైర్మన్ ను ఘనంగా సన్మానించిన పటేల్ సంఘం.

వేములవాడ మార్చి 8 :ప్రజా జ్యోతి.
వేములవాడ, పట్టణంలోని, నియోజకవర్గ, పటేల్,సంఘం,అధ్యక్షులు,సారా.శ్రీనివాస్,పటేల్, ఆధ్వర్యలోమున్సిపల్, చైర్మన్,పుల్కం.రాజుకు, మరియు వైస్ చైర్మన్, నరాల. శేఖర్ కు, నూతనముగా, ఎన్నికైనందున, వారిఇంటివద్దతనకు సన్మానంచేశారు.ఈకార్యక్రమం లో,ప్రధానకార్యదర్శి,బండి. అంజయ్యపటేల్, ఉపాధ్యక్షులుసోమినేని. బాలు పటేల్, గోలి. తిరుపతి పటేల్, జిల్లా ప్రచారం కార్యదర్శి, బొప్ప.బిక్షపతిపటేల్,పాలుగొన్నారు.





# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు





**నేలకొండపల్లి, మార్చి 8 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు పంచాయతీలలో మహిళ సర్పంచ్లు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కొత్తకొత్తూరు లో పంచాయతీ సర్పంచ్ లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ. పాగర్తి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. బీజెపీ మహిళ మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్. గోవిందరావు. రామకృష్ణ, మోహినుద్దీన్, కందరబోయిన గోపి, శైలజా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పలు పంచాయతీలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## గేటు కారేపల్లిలో
# ఘనంగా మహిళా దినోత్సవం

ఆటల పోటీలు నిర్వహించిన పంచాయతీ పాలకమండలి









**కారేపల్లి, మార్చి 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారే పల్లి గ్రామంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గేటు కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య,కార్యదర్శి కె అనూష, పాలకమండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామంలోని మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు బహుకరించి, మహిళలను శాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ మహిళలను ఎక్కడైతే పూజించి గౌరవిస్తారో అక్కడ ఆ ఇల్లు, ఆ రాష్ట్రం, ఆదేశం అభివృద్ధిలో ముందంజలో ఉంటుంది. నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండి దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సాంప్రదాయం వారి లేనిదే మానవ మునగడలేదు,నేడు మహిళలు అంతరిక్షంలో కూడా వెళ్తున్నారు. ప్రతి రంగంలో మేము సైతం అంటూ ముందంజలో ఉంటూ మగవారికి దీటుగా పనిచేస్తున్నారు . ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితై జీవించేవారు. నేడు ప్రభుత్వాలు వారిని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా పథకం ద్వారా కోటీశ్వరులు చేయాలని ఆలోచనతో ఎన్నో అభివృద్ధి పథకాలను పెట్టి వారిని ప్రోత్సహిస్తున్నది. మహిళా శాంతి మూర్తి అవసరమైతే భద్రకాళిగా ఉద్యమిస్తుంది. మహిళా శక్తి గొప్పశక్తి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్త్ వర్కర్లు, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దండా వెంకయ్య సేవలు చిరస్మరణీయం

– రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, మార్చి 8 ప్రజా జ్యోతి :** రాజేశ్వరపురం సొసైటీ మాజీ చైర్మన్ దండా వెంకయ్య సేవలు చిరస్మరణీ యమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ దండా వెంకయ్య 25 వ వర్ధంతి ని ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....ఆద్యాపకుడు వృత్తి చేసుకుంటూ అనేక మంది నిరుద్యోగులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం సొసైటీ చైర్మన్ గా రైతులకు ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన అన్ని వర్గాల ప్రజల హృదయాలలో చిరస్థాయిలో నిలిచి ఉంటారన్నారు. ఆయన సేవ కార్యక్రమాలను కుమారుడు దండా ప్రవీణ్ కొనసాగించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, సర్పంచ్ దండా రంగయ్య, చిట్యాల రమేష్, పగిళ్ల పృధ్వీ, వీరెల్లి నాగరాజు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం పాఠశాలకు ఫర్నిచర్ వితరణ



**వేంసూరు మార్చి 8 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలోని భీమవరం ప్రాథమికోన్నత పాఠశాల కు హైదరాబాద్ కు చెందిన నోష్ ల్యాబ్స్ వారు రెండున్నర లక్షలు విలువ చేసే ఫర్నిచర్ ను అందించడం జరిగింది. ఇట్టి ఫర్నిచర్ అందచేయడంలో పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న వంట్లా రాంబాబు విశేషంగా కృషి చేశారు. ఈ సామగ్రిని పాఠశాలకు అందించుటకు బి ఎస్ ఎన్ రెడ్డి, డి వి వి ఎస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి తనకు ఎంతో గానో సహకరించారని తెలిపారు. ఈ సామగ్రిని స్కూల్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హెచ్‌పివి వ్యాక్సినేషన్‌తో గర్భాశయ క్యాన్సర్ నివారణ

★ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
★ తల్లితండ్రుల ఆమోదంతో కౌమార దశ బాలికలకు హెచ్‌పివి టీకా
★ దేశ, విదేశాల్లో నర్సింగ్ విద్యార్థినులకు మంచి డిమాండ్
★ హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు. కౌమార బాలికలకు హెచ్.పి.వి. టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్.పి.వి. టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, టీకా సురక్షితమైనదని, ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్.పీ.వి. టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ కేర్ లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఆసుపత్రిలో పని చేసే అవకాశాలు మాత్రమే కాకుండా మన దేశంలో రోజు రోజుకు వృద్ధులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతోందని అన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అనేక అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. చదువుకునే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నర్సులు కొంత కాలం పని చేయడం వల్ల వారికి మంచి అనుభవం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో పరిస్థితులు గురించి అవగాహన పొంది భవిష్యత్తులో విధుల నిర్వహణ సమయంలో మెరుగ్గా పనిచేయగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి



– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
– 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్,ఆర్ఎంఓ డా. రాంబాబు,డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రామ్ క్రిషివ్ రెడ్డిని ఆశీర్వదించిన ప్రముఖులు





**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** హిందూ సాంప్రదాయంలో ఒక పెద్ద కుటుంబ పండగ తెలుగు సంస్కృతిలో చాలా ముఖ్యమైనది మరియు సంతోషకరమైనది అన్నప్రాసన వేడుక ఈ సంస్కారం వలన శిశువుకు ఆయువు ఆరోగ్యం తేజస్సు వృద్ధి చెందుతాయని పలువురి అభిప్రాయం ఈ అందమైన వేడుకను అంగరంగ వైభోగంగా మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బొగ్గుల గోవర్ధన రెడ్డి లక్ష్మీ దంపతుల కుమారుడు నరేందర్ రెడ్డి స్వాతి దంపతుల కుమారుడు రామ్ క్రిషివ్ రెడ్డి అన్నప్రాసన కార్యక్రమం ఆదివారం వెంకటాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు,వివిధ పార్టీల నాయకులు హాజరై చిన్నారి క్రిషివ్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి మాధురి,మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్,మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి చావా రామకృష్ణ, ప్రముఖ వైద్యులు కోటా రాంబాబు మొండితోక జయకర్, కెపిఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి,అనుమోలు వెంకట కృష్ణారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు దేవరకొండ రాజీవ్ గాంధీ మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

– మార్చి 9న కంటి పరీక్షలు – క్యాటరాక్ట్ రోగులకు ఉచిత ఆపరేషన్ సౌకర్యం




**భద్రాచలం, మార్చి 8,ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసి కార్యాలయం ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఈ నెల 9వ తేదీ (సోమవారం) ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. వరంగల్ శరత్ మాక్సిజన్ కంటి ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరంలో హెల్త్ కార్డు కలిగిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులు, పోలీసు శాఖ సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు. క్యాటరాక్ట్ (ముత్యబిందు) ఉన్న రోగులను అదే రోజు వారి సొంత వాహనాల్లో వరంగల్‌కు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేసి తిరిగి భద్రాచలానికి తీసుకువస్తారు. ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచిత మందులు, రవాణా సౌకర్యం మరియు భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి కూడా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ శిబిరం సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. శిబిరానికి వచ్చే వారు హెల్త్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఎస్. రాజబాబు, టి. శివప్రసాద్, సంఘం సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, దుర్గాప్రసాద్, నాళం సత్యనారాయణ, జి. మురళీకృష్ణ, పంపన సత్యనారాయణ, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, వీ. రాంబాబు, చుక్కా రాంబాబు, ఐ.వి. సత్యనారాయణ, వీరభద్రరావు, అక్కయ్య, బైరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం
# సంఘటిత పోరాటాలకు సంకేతం

ఐద్వా ఆద్వర్యంలో మహిళా దినోత్సవం



**కారేపల్లి, మార్చి 8,ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం శ్రామిక మహిళల హక్కుల పోరాట దినమని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు నాయకురాలు మేకల స్వరూపరాణి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో సింగరేణి మండలం మాణిక్యారంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ అనేది మహిళలపై జరుగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, విద్యా, ఉద్యోగ, ఉపాధి రాజకీయ రంగాల్లో సమాన హక్కుల కోసం,వీధుల్లోకి వచ్చి పోరాడిన మహిళల త్యాగాలను స్మరించుకునే రోజు అని అన్నారు. శ్రమకు తగిన ఫలితం సాధనకై మహిళ చట్టాల రక్షణకై శ్రామిక మహిళలు నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రేపాకుల వీరభద్రం, పోతర్ల నాగేశ్వరరావు, వల్లపు మల్లయ్య, దేగటి రాజమ్మ, గడ్డబోయిన సుభద్ర, అజ్మీర జ్యోతి, ఉష, సునీత, రుక్మ, సుగుణమ్మ, రమ్యా, సక్కుబాయి, సాయమ్మ, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలకు ఆస్తిలో హక్కును కల్పించింది టిడిపినే..

## మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

హైదరాబాద్(ప్రజాజ్యోతి): మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం ఎన్టిఆర్ స్త్రీలకు ఆస్తిలో హక్కును కల్పించాకే వచ్చిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్టిఆర్ భవన్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్




స్రవంతి, డాక్టర్ స్నిగ్ధ లను ఈ సందర్భంగా శాలువాతో, మెమంటోతో సత్కరించారు. మహిళలకు ఆటల పోటీ లను నిర్వహించి గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎం. ఎల్. ఏ కాట్రగడ్డ ప్రసూన ఎన్.టీ. ఆర్ విగ్రహానికి పూల మాల వేయగా, పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి, తెలుగు మహిళా నాయకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులు నెల్లూరు దుర్గా ప్రసాద్, సూర్యదేవర లత,కాణిపాకం దేవస్థానం బోర్డు సభ్యులు శ్రీపతి సతీష్, పద్మాచౌదరి, సుభాషిణి, ధనలక్ష్మి,కృష్ణవేణి రెడ్డి, విజయలక్ష్మి, విజయజయశ్రీ, ప్రమీల, ఝాన్సీ, కానూరి జయశ్రీ, ఐటీడీపీ సరస్వతి, దాసరి మాల్యావతి, శశిరేఖ, నాగభైర సునీత, సురేఖ,తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ భూములు వేరే వారి పేరిట రిజిస్ట్రేషన్లు?

## నష్టపరిహారం తీసుకున్న భూములు మళ్లీ ఇతరుల పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్లు మధ్యవర్తులు, ధర్మసాగర్ తహసీల్దార్ పాత్రలపై అనుమానాలు

ధర్మసాగర్, మార్చి 08( ప్రజాజ్యోతి): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో దేవాదుల ప్రాజెక్టు కింద సేకరించిన భూముల విషయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గతంలో భూములు సేకరించి భూ యజమానులకు నష్టపరిహారం చెల్లించినప్పటికీ, అదే భూములను మళ్లీ వేరే వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్టు సమాచారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం నష్టపరిహారం తీసుకున్న కొందరు వ్యక్తులు మధ్యవర్తుల సహాయంతో భూములను తమ పేరిట, తమ వారసుల పేరిట, ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ ప్రక్రియలో ధర్మసాగర్ తహసీల్దార్ సహకరిస్తున్నట్లు కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మధ్యవర్తులు తహసీల్దార్‌ను




తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా తెలిసే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములు మళ్లీ వ్యక్తిగత పేర్లకు మారడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. అట్టి భూములను ఇరిగేషన్ శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ పేరున మార్చకపోవడం తోనే ఇలా జరుగుతుందని తెలుస్తోంది. మరోవైపు, ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా కొందరు వ్యక్తులు రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను కూడా పొందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి అక్రమ రిజిస్ట్రేషన్ల కారణంగా మోఖాపై మిగులు భూమి లేకపోవడంతో అక్రమ పట్టాదారులు ప్రక్కన ఉన్న రైతుల పొలాల్లోకి చొరబడుతున్నారని, దీనివల్ల గ్రామాల్లో భూ వివాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని దేవాదుల ప్రాజెక్టు భూములపై జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లను వెంటనే నిలిపివేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు నమ్మవద్దని కోరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పలువురు బీఆర్ఎస్ నేతలకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్.. రెండు పార్టీలూ తెలంగాణను, హైదరాబాద్ నగరాన్ని ఎంఐఎంకు అప్పగిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈసారి ప్రజలు బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని చూపి దేశంలో చమురు కొరత వస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ భయాందోళనలు సృష్టిస్తోందని రామచందర్ రావు మండిపడ్డారు. దేశంలో చమురు కొరత వచ్చే అవకాశమే లేదని ఆయన భరోసా ఇచ్చారు. 2014కు ముందు భారత్ కేవలం 16 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకునేదని, కానీ ప్రధాని మోదీ ముందుచూపుతో ప్రస్తుతం 47 దేశాల నుంచి కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఈ వ్యూహాత్మక ప్రణాళిక వల్లే దేశంలో ఇంధన భద్రత బలంగా ఉందని తెలిపారు.

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

## అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా
## రిమ్స్ ఆసుపత్రి లో అత్యాధు ని క వైద్య సదుపాయాలు
## ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 8, (ప్రజా జ్యోతి): అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్నీ పురస్కరించుకొని జిల్లాలో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదివారం స్థానిక రిమ్స్ ఆసు పత్రిలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, సన్ చారిటబుల్ ట్రస్ట్ ల సహకారంతో జిల్లాలో రొమ్ము, గర్భా శయ, క్యాన్సర్ స్క్రీనింగ్ కా






ర్యక్రమాన్ని ఆదిలాబాదు పా ర్లమెంటు సభ్యులు గోడం నగే ష్ తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు.ముందుగా రిమ్స్ లో బేబీ ఫీడింగ్ రూమ్ (తల్లి పాల గ ది) ని, హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (ఎచ్ పి వి ) వ్యాక్సినే షన్ కార్యక్రమాన్ని ఎంపీ, కలె క్టర్ కలిసి ప్రారంభించారు. అనంతరం క్యాన్సర్ నిర్ధారణ ప రీక్షలకు సంబంధించిన ప్రత్యేక కిట్లను ఆవిష్కరించి వైద్య సి బ్బందికి అందేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో పె రుగుతున్న క్యాన్సర్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండా లని, ముందస్తు నిర్ధారణ ద్వారా ప్రాణాపాయం నుండి త ప్పించుకోవచ్చని సూచించా రు. కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగం గా ఇలాంటి ఆరోగ్య కార్యక్ర మాలను చేపట్టడం అభినంద నీయమని కొనియాడారు. ఈ స్క్రీనింగ్ క్యాంప్ ద్వారా జిల్లాలోని మహిళలకు ఉచితంగా నాణ్యమైన వైద్య పరీక్షలు అందుబాటులోకి వస్తాయన్నా రు. 9 నుండి 15 ఏళ్ల లోపు బాలికలకు గర్భాశయ క్యాన్స ర్ రాకుండా నివారించేందుకు ఎచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రక్రి యను జిల్లా వ్యాప్తంగా ము మ్మరంగా చేపడుతున్నట్లు వి వరించారు. ఈ రోజు స్థానిక రిమ్స్, బోథ్, ఉట్నూర్ ఆసుప త్రుల్లో ప్రారంభించి, ప్రస్తుతనికి అందుబాటులో ఉన్న 1,700 వ్యాక్సిన్ లు పూర్తిచేయడంతో పాటు అవసరమైన వ్యాక్సినే షన్లను అందుబాటులోకి తీసుకొచ్చి 99 రోజుల ప్రజాపాల న-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వ రంగ సం



స్థలైన కోల్ ఇండియా, ఇండి యన్ ఆయిల్ కార్పొరేషన్, (సిఎస్ ఆర్) నిధులతో రిమ్స్ ఆసుపత్రిలో మహిళల ఆరోగ్యం, శిశు సంరక్షణ కోసం అ త్యాధునిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు.

తల్లు ల సౌకర్యార్థం కోల్ ఇండియా నిధులతో 25 బేబీ ఫీడింగ్ గ దులను ఏర్పాటు చేసినట్లు, తల్లులు తమ బిడ్డలకు సుర క్షితమైన వాతావరణంలో పా లిచ్చేలా ఈ గదులు ఎంతో ఉ పయోగపడతాయని వివరిం చారు. అదేవిధంగా, మహిళ ల్లో పెరుగుతున్న క్యాన్సర్ ము ప్పును దృష్టిలో ఉంచుకుని ఇండియన్ ఆయిల్ కార్పొరే షన్ నిధులతో గర్భాశయ, రొ మ్ము క్యాన్సర్ నిర్ధారణకు అవ సరమైన అత్యాధునిక వైద్య పరికరాలను అందజేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా క్యా న్సర్ మరణాల రేటు ఎక్కువ గా ఉన్నందున, ముందుస్తుగా వ్యాధిని గుర్తించి మెరుగైన చి కిత్స అందించడమే లక్ష్యంగా ఈ పరికరాలను అందుబాటు లోకి తెచ్చామని, జిల్లా ప్రజల ఆరోగ్యం, విద్య పట్ల తాము ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పున రుద్ఘాటించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల లో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, వార్డ్ కౌన్సిలర్ శ్వేత, మహిళ వై ద్యులు, సిబ్బంది నీ కలెక్టర్, ఎంపీ శాలువాలతో సత్కరిం చి మెమెంటోలను అందజేశా రు. అనంతరం పలువురు మ హిళలు రిమ్స్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేయగా ఎంపీ, కలెక్టర్ వారిని అభినందించా రు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ బండారి అ నూష , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రి మ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వార్డ్ కౌన్సిలర్ శ్వేత, సన్ చా రిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అ శోక్ ముస్తాపూరే, ఇండియా ఆయిల్ కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయు లు, వైద్యులు, వైద్య శాఖ సి బ్బంది, తదితరులు పాల్గొన్నా రు.

# భక్తిశ్రద్ధలతో గణపతి రుద్ర, హోమాలు

## ఆకట్టుకున్న సత్యం– శివం– సుందరం భజన మండలి
## వేలాదిగా పాల్గొన్న భక్తులు
## ప్రవచించిన శివాచార్య మహా స్వామి
## విశేష పూజలు చేసిన కౌన్సిలర్లు, ప్రముఖులు

ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని 6వ వార్డు శ్రీ కృష్ణా నగర్ కాలనీలో గల శ్రీ పంచముఖి వీర హనుమాన్ మందిరం ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను ఆదివారం ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఉదయం 8 గంటలకు పెద్ద సంఖ్యలో మహిళలచే కలశముల ఊరేగింపు, అనంతరం విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం పంచముఖి వీర హనుమాన్ కి విశేష పంచామృత సహిత విశేష అభిషేకాలు, ఆలయ ప్రాంగణంలో





అలరించిన ప్రత్యేక మండపంలో ప్రధాన దేవత ఆహ్వానము, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, నవగ్రహ మన్యూసూక్త రుద్రహోమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. మధ్యాహ్నం 12 గంటలకు మహా పూర్ణాహుతి, మహా ప్రసాద వితరణ జరిగింది. ఉత్సవాల్లో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఆరవ వార్డు కౌన్సిలర్ నాగుల మానెమ్మ – రాములు దంపతులు వారి కుటుంబ సభ్యులు నాగుల విజయకుమార్ నరేష్ నిహారిక తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కుమారుడు బీఆర్ఎస్ రాష్ట్ర నేత చింత సాయినాథ్,12 వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత, 7వ వార్డు కౌన్సిలర్ పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డిలు, దోమకొండ నరేష్ కుమార్ మహేశ్వరి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి ఉత్సవాలకు హాజరైన వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు.

ఉత్సవాల్లో శ్రీ శ్రీ శివాచార్య మహాస్వామి హీరేమట్ ధనసిరి పీఠాధిపతి భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. శివా చారి మహాస్వామి ప్రవచనంతో ఆధ్యాత్మిక ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో శోభిల్లింది. రాత్రి సత్యం శివం సుందరం భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమం, చిన్నారులచే భరతనాట్యం, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ఎదురులేని భారత్

మొదటిపేజీ తరువాయి..

దిగిన భారత జట్టు భారీ స్కోర్ సాధించింది. ట్రోఫీని గెలవాలనే కసితో బ్యాటర్లందరూ అద్భుతంగా ఆడారు. ఓపెనర్ సంజూ శామ్‌సన్ మొదలుకుని చివరి బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ వరకు అందరూ దుమ్మురేపారు. ప్రపంచకప్ కోసం తన ఇన్నింగ్స్ దాచుకున్నట్టు అభిషేక్ శర్మ ఫైనల్‌లో అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. గత మ్యాచ్‌ల కన్నాను పరిశీలిస్తే ఈసారి




చెప్పుకోదగ్గ ప్రదర్శన కనబర్చాడు. ఈ మెగాటోర్నీ ప్రారంభం నుంచి నాకౌట్, సూపర్ 8, సెమీ ఫైనల్‌లో అభిషేక్ శర్మ అస్సలు బ్యాట్ కదిలించలేకపోయాడు. మూడుసార్లు డకౌట్.. తర్వాత డబుల్ డిజిట్ సాధించడానికి చాలా శ్రమించాడు. అలాంటి అభిషేక్ శర్మ ఫైనల్‌లో మాత్రం మెరుపు ఇన్నింగ్స్ ఆడి ఔరా అనిపించాడు. ఆడిన 21 బంతుల్లో 52 పరుగులు సాధించి అభిషేక్ శర్మ అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. తొలి ఓవర్ తడబడ్డా కూడా తర్వాత పుంజుకుని సంజూ శామ్‌సన్‌తో కలిసి చక్కటి భాగస్వామ్యం నెలకొల్పాడు. అర్ధ సెంచరీలో 6 ఫోర్లు సాధించగా.. 3 సిక్సర్లు బాది అభిమానుల్లో జోష్ నింపాడు. ఎక్కడ డకౌట్ అవుతాడోనని భయాందోళన చెందిన ప్రేక్షకులకు మాత్రం అభిషేక్ ఉత్సాహం నింపి వారి నిరాశను దూరం చేశాడు. వరుసగా పేలవ ప్రదర్శన కనబరుస్తున్న అభిషేక్ ఫైనల్‌లో మాత్రం నిరాశపరిస్తే భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ అయ్యేది. భారీ లక్ష్యం విధించి ప్రత్యర్థిని ప్రమాదంలో నెట్టాలని భారత్ వేసిన వ్యూహం అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌తో ఫలించిందని చెప్పుకోవచ్చు. సెంచరీ దిశగా అడుగుపెడతానుడనుకుంటే రచిన్ రవీంద్ర వేసిన చక్కటి బంతికి అభిషేక్ దొరికిపోయాడు. ఆ ఔట్ కూడా ఎలా ఔటయ్యాడా? అని ఆశ్చర్యానికి గురవ్వాల్సిన పరిస్థితి. అభిషేక్ ఔటవడంతో క్రీజులోకి ఇషాన్ కిషన్ దిగాడు. మరి ఉత్కంఠ రేపే ఈ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతంగా ఆడి చివరికి విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 255 పరుగుల భారీ స్కోర్ చేసింది. చివర్లో శివమ్ దూబే(8 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 26 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో జేమ్స్ నీషమ్(3/38) మూడు వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ ఒక వికెట్ తీసాడు. భారత బ్యాటర్ల ధాటికి న్యూజిలాండ్ బౌలర్లకు ఏడుపు ఒక్కటే తక్కువైంది. ఈ టోర్నీలో భారత్ మూడోసారి 250 ప్లస్ స్కోర్ నమోదు చేసింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్ చరిత్రలో ఇదే అత్యధిక స్కోర్. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. ఆరంభంలో కాస్త సమయం తీసుకున్న ఈ జోడీ ఆ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగింది. పోటా పోటీగా బౌండరీలు బాదింది. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మ 18 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్స్ చరిత్రలోనే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌తో తన పేలవ ఫామ్‌కు చెక్ పెట్టాడు. అభిషేక్–సంజూ విధ్వంసంతో భారత్ పవర్ ప్లేలో వికెట్ నష్టపోకుండా 92 పరుగులు చేసింది. ఈ టోర్నీలో పవర్ ప్లేలో భారత్ చేసిన అత్యధిక పరుగులు ఇవే. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని రచిన్ రవీంద్ర విడదీసాడు. వైడ్ బాల్‌తో అభిషేక్ శర్మను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 98 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.అభిషేక్ ఔటైనా.. ఇషాన్ కిషన్‌తో కలిసి సంజూ శాంసన్ చెలరేగాడు. మిచెల్ సాంట్నర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన సంజూ వరుసగా మూడో హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆ తర్వాత ఫెర్గూసన్ బౌలింగ్‌లో సంజూ రెండు సిక్స్‌లు, ఫోర్ కొట్టగా.. ఇషాన్ ఓ సిక్స్ బాదాడు. రచిన్ రవీంద్ర వేసిన 14వ ఓవర్లలో సంజూ శాంసన్



హ్యాట్రిక్ సిక్స్‌లు బాదగా.. మిచెల్ సాంట్నర్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ 6, సింగిల్ తీసి 23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సెంచరీకి చేరువైన సంజూ శాంసన్‌ను ఫుల్‌టాస్‌తో జేమ్స్ నిషమ్ పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 105 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. అయితే ఇదే ఓవర్‌లో ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్(0) దూకుడుగా ఆడే క్రమంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగారు. దాంతో భారత్ పరుగుల వేగం తగ్గింది. హెన్రీ వేసిన 19వ ఓవర్‌లో భారీ సిక్సర్ బాదిన హార్దిక్.. మరుసటి బంతికే క్యాచ్ ఔట్ అయ్యాడు. ఆఖరి ఓవర్‌లో శివమ్ దూబే.. 4, 6, 6, 4, 0, 4 బాది 24 పరుగులు పిండుకున్నాడు. దాంతో భారత్ 255 పరుగుల భారీ స్కోర్ చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967